ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543 ఉదయం 122400 ★★ Telephone : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

నున్నటి క్షౌరము కోసం రెండుసార్లు పదును పెట్టిన
ZENITH SPECIAL BLADES
జెనిత్ బ్లేడ్లు వాడండి.
LPE Aiyar. R. 25 TL

సంపుటి 8 :: సంచిక 52 | విజయవాడ, ఆగస్టు 22, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

గోదావరి బరాజ్ నిర్మాణానికి రైతులనుంచి అభివృద్ధి పన్ను

మాగాణికి ఎకరానికి 50 రూపాయలు, మెట్టకు ప్రతి రైతునుంచి 50 రూపాయలు వంతున వసూలు

రాష్ట్ర ప్రభుత్వంచే త్వరలో ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 21 — 21 కోట్ల రూపాయలు వ్యయంకాగల గోదావరి బరాజ్ ప్రాజెక్టు నిర్మాణం పనిని చేపట్టడానికి వీలుగా గోదావరి బరాజ్ ఆయకట్టు ప్రాంతంలోని రైతులు అభివృద్ధి పన్నును ముందుగా చెల్లించాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన జారీచేయనున్నది

మాగాణి రైతులు ఎకరానికి 50 రూపాయలు, ప్రస్తుతమున్న తిరువాయ్ తూములు లేదా నాడుగునెలల క్రితమే కేంద్రానికి రైతులు, మెట్టభూముల రైతులు ఒక్కొక్కరు 50 రూపాయల వంతున చెల్లించవలసి వుంటుంది.

గ్రామంలో ఈ పథకం ప్రకటించిన తేదీనుంచి 45 రోజులలోగా రైతులు తమ అభీష్టాన్ని వ్రాతపూర్వకంగా ఇవ్వవలసి వున్నది

దేవేశ్వరం అనకట్ట పెక్కుమీటరు తీసిన దృష్ట్యా ఈ బరాజ్‌ను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆనకట్టకు 110 సంవత్సరాలు అయినందున, పరుసు యోగ్యస్థితికి వచ్చినట్టు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ కూడా నిర్ణయించింది.

అయితే ఈ ప్రాజెక్టును వెంటనే చేపట్టడానికి ప్రభుత్వానికి నిధులకొరత అంతరాయంగా ఆటంకమవుతుంది. ముందుగా అభివృద్ధి పన్ను చెల్లించడానికి రైతులముందుకు వచ్చిన దృష్ట్యా ప్రభుత్వం ఈ ప్రకటనను జారీ చేయనున్నది.

ప్రాజెక్టు నిర్మాణం పనిని చేపట్టే తరుణ అందరూ లేదా నాడుగునెలల క్రితమే కేంద్రానికి సాంకేతికమైన మంజూరు నిమిత్తం పంపారు.

ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుతం అమలులో వున్నవిటి పారుదల విధానాలను ఈ ప్రాజెక్టు వివరికలో వివరంగా చర్చించారు.

జూలై చివరికల్లా అగస్టు నెలాఖరు నెలలో ను వరదలు. ముగుసి వల్లవచ్చే ముంపుకు దెబ్బ నుంచి నాట్లు దెబ్బతినకుండా పుడాలంటే ముందాతనాట్లు వేయడం అవసరం కనుక పల్లపు ప్రాంతాలలో నాట్లకు ముందుగా నీటి సరఫరా అవసరమని ఆ వివేదికలో వివరించారు.

ప్రస్తుతం కాలువల ఎగువ భాగంలో నాట్లు ముందుగా ప్రారంభ అక్కడ ముగిసి [illegible] నీరు [illegible] అ వివేదికలో వివరించడం జరిగింది. గోదావరి పశ్చిమ డెలాల్ [illegible] కారణంగా ఎక్కువ భూములలో మొదటి ఎండ సాగు కావడంలేదని ఈ వివేదికలో వెల్లడించారు

నదికి కొత్తనీరు ఆలస్యంగా వచ్చిన సంవత్సరాలలో ఈ ఎరినీటి మరింత దుర్భరంగా తయారై, ముందుగా నాట్లు వేయడం అసాధ్యమై, ఎకరా రాలుబడి దెబ్బ తింటుంది. ఈ విధంగా తర్వాత వచ్చే వరదను కూడా దెబ్బతీసి రాలుబడి రెండు విధాలా దెబ్బ తింటున్నది.

నీటివ వుండే నీటి మట్టాన్ని ప్రస్తుతపు 41.75 అడుగులకు బదులు 44.6 అడుగుల లక్ష పెంచితే ముందుగా నాట్లు వేయడం సాధ్యంకాగలదనే అభిప్రాయానికి ఇంజనీర్లు వచ్చారు.

కనుకనే పరోక్షం మట్టం 44.75 అడుగులు వుండేటట్టు గోదావరి బరాజ్‌ను నిర్మించాలని సిఫారసు చేయడం జరిగింది

ప్రస్తుతపు మట్టం నట్టల్లు వేసినప్పుడు వుండేదైతే మటం.

బరాజ్‌కు అనకట్టకు మధ్య 150 అడు

(మిగతా 3 వ పేజీలో)

"పొగడ్తలను పెడచెవిని పెట్టాలి"

రాష్ట్రపతి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ తన బాల్యంలో తన ఉపాధ్యాయుడు ఇచ్చిన ఒక సలహాను హైదరాబాద్ పౌరులకు వివరించారు.

ఎవరైనా పొగిడేటప్పుడు దానిని వినవద్దని, చెవులలో వేళ్ళు పెట్టుకొని ఆ ప్రశంసను పట్టించుకోనరాదని తన గురువు తనకు హితోపదేశం చేశారని పౌర సన్మానసభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి వివరించారు.

తదాదిగా తాను ఆ సలహాను పాటిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

రాష్ట్రపతి దేశానికి చేసిన మహత్తర సేవలను, ఆయన గుణగణాలను అత్యంతగా ప్రస్తుతిస్తూ మేయర్ తదితర పౌర సన్మాన ఎడ్రస్సును విన్నమీదట రాష్ట్రపతి ఈ వ్యాఖ్య చేశారు.

బందరులో లారీబోల్తా

యజమాని దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 21— విజయవాడ నుంచి బందరు వచ్చిన కూరగాయల లారీ ఒకటి తెల్లవారుఝామున ముసిలి ఎల్ సంపులవద్ద ఎమిపంలో ప్రమాదవశాత్తు బోల్తాపడినది

ఈ లారీనిండా కూరగాయ బస్తాలు వేసుకొని వస్తున్న లారీ యజమాని శ్రీ తలనీల రామకోటయ్య (వయస్సు 40) అక్కడ కక్కడే దవిళిపోయాడు. వెంకటేశ్వర్లు అనే మరొకని స్థితి ప్రమాదకరంగా వున్నది. క్లీనరు నీతిల నాగేశ్వరరావుకుకూడా తీవ్రంగా గాయాలు తగిలాయి, వారిని ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చారు.

రోడ్డుమీద పశువు ఎదురొచ్చి లారీ డ్రైవరు రాగానే లేచి ఎరిగెత్తాయట వాటిని తప్పించుకునే ప్రయత్నంలో లారీ బోల్తా పడినట్టు చెబుతున్నారు.

ఈ సంఘటనలో ఒక ఆవుకూడా చనిపోయినది. దూడకు కాళ్ళు విరిగాయి

బందరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. నాగయ్య చౌదరి, రాబ్జనన్ పేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.



యూనివర్శిటీ స్థాయిలో దేశ భాషలలో విద్యాబోధన

విద్యామంత్రుల సమావేశం అంగీకారం

అస్సాం, నాగభూమి, మణిపూర్‌లలో రాగల ఇబ్బందులను గురించి రాష్ట్ర ప్రతినిధుల వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

యూనివర్శిటీ స్థాయిలో ప్రాంతీయ భాషలు బోధనా భాషలుగా ఉండాలని నేడిక్కడ కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ అధ్యక్షతన జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర విద్యా మంత్రులు స్థూల ప్రాయంగా అంగీకరించినట్టు తెలుస్తున్నది.

ప్రాంతీయ భాషను బోధనా భాషగా ప్రవేశపెట్టడానికి తాము తీసుకున్న చర్యలను వివిధ రాష్ట్రాల విద్యామంత్రులు వివరించగా అస్సాం, నాగాలాండ్, మణిపూర్ విద్యామంత్రులు ఈ విషయంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

అస్సాం విద్యామంత్రి శ్రీ జె. బి. హాగ్జర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల రెండు యూనివర్శిటీల (ది బూమర్ గౌహతి) లో ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టేటప్పుడు కొండ ప్రాంత ప్రజలు బెంగాలీ ప్రజలు కూడా అనేక బాధలకు గురికాగలరని అన్నారు. అప్పుడు వీరికి ఉన్నత విద్య నేర్చుకునే అవకాశం వుండదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రాంతీయ భాష ప్రాథమిక స్థాయివరకే అమలుపరుస్తున్నదని ఆయన అన్నారు. తరువాత బోధనాభాష ఇంగ్లీషు ఉండబోతున్నదని, తేలికరకం హిందీకూడా వాడడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులు-రాజకీయాలు

ఉపాధ్యాయులు రాజకీయాలలో పాల్గొని ఎన్నికలలో పోటీ చేయడానికి సంబంధించిన సమస్యపై నేడిక్కడ జరిగిన రాష్ట్ర విద్యామంత్రుల సమావేశంలో ఆసక్తిదాయకమైన చర్చ జరిగింది.

విభిన్న రాష్ట్రాలకు చెందిన విద్యామంత్రులు ఈ విషయంపై భిన్న అభిప్రాయాలను వెల్లడించినా పరిశీలించగా సమస్యపై సమావేశం ఒక అంగీకారానికి రాలేకపోయిందని తెలుస్తున్నది

కాఫీ హోటలలో పనిచేసే కార్మికుల వేతనాలు పేరోడ్డుల సిఫారసులు ఒప్పందాల మేరకు పెరగలేదన్న ఫిర్యాదును గురించి సమగ్రమైన దరాప్తు జరపాలని ఏకవాక్య సంఘం సూచించినట్టు న్యూఢిల్లీ వార్త.

లోకంతీరు

"రేపు మంత్రి అయితే ప్రారంభోత్సవాలు చేయడానికి పనికొస్తుందని, రిబ్బన్లు కత్తిరించడం అలవాటు చేసుకుంటున్నారు".

వర్క్షాపులు, స్పిరిట్‌లు ఉత్పత్తిచేసే సంస్థలు

వాటికిచ్చే "ఆల్కహాల్" 90 శాతం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" లేఖరి) హైదరాబాద్ ఆగస్టు 21 — వార్నిషులను, స్పిరిట్‌లను ఉత్పత్తి చేసే సంస్థలకు ఇచ్చే ఆల్కహాల్ కోటాలను 90 శాతం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

మద్యపానం ఉత్పత్తి తగినందున "మొలాసెస్" కు ఏర్పడిన కొరతవలనూ, వార్నిషు స్పిరిట్‌లు ప్రత్యామ్నాయ, కరోడిగా లభించే ఉద్దేశ్యంతోనూ ఉత్పత్తిని పెంచుకొన్నది.

ఎక్సైజ్, మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ వెన్నా సత్యనారాయణ రావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశంలో వినియోగించుకుంటున్న రిక్షా డ్రైవరులు స్పిరిట్‌లను తాగడం ప్రారంభించారని, మద్రాసు ఇబ్బందులు వాళ్ళిప్పుడు తాగి 100 మంది వరకు చనిపోయారని చెప్పారు

అందుకనే ఉత్పత్తి ఫ్యాక్టరీలు పంపిణీ చేసే "మొలాసెస్" పై నియంత్రణ విధించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్రంలో వున్న అండర్ వర్క్సు ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేసే "మొలాసెస్" 25 వేల టన్నుల మేరకు వుండగలదని ఆయన ఎత్తిచూపారు.

"మొలాసెస్", "ఆల్కహాల్"ల ధరలు పెంచాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించినదని ఆయన వెల్లడించారు.

"మొలాసెస్" ధరలను నిర్ణయించడానికి పంపిణీ చేయడానికి అవలంబించాల్సిన విధానాలకు ఒక పద్ధతిని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు

ఉత్పత్తి తగినందున రాష్ట్రం అక్రమమైన మార్గాలు "మొలాసెస్" కొనడం ఏర్పడినదని మంత్రి శ్రీ సత్యనారాయణరావు తెలిపారు.

దొంగతనంగా మద్యాలు తయారీని మద్యాలలో కలిపి సరాసరిగా అమ్మడానికి గైకొనడగు తర్కాలను ప్రభుత్వం రూపొందిస్తున్నదని ఆయన చెప్పారు

కల్తీ సారా మద్యాలను, ప్రాణాలు లేక ఇబ్బందులను అమ్మిన నగరంలోని మూడు ప్రాంతం (మద్యపక్రియాశాలలు) లైసెన్సులను రద్దుచేసినట్టు ఆయన వెల్లడించారు.

అన్ని రంగాలకు విస్తరించిన అధికారవర్గం పక్షపాత వైఖరి

ఎరువుల సరఫరాలో కూడా వివక్షత చూపుతున్నట్టు

సయోధ్యవర్గం ఎం. ఎల్. ఏ. ల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 21 — అధికార పక్షంవారి వివక్షతాయుత వైఖరి ఋణాలు, ఎరువుల సరఫరాతో సహా అన్ని రంగాలకు విస్తరించినట్టు కర్నూలు, అనంతపురం జిల్లాలలో పర్యటించి తిరిగివచ్చిన సయోధ్యవర్గం శాసనసభ్యులు పేర్కొన్నారు.

ఆ రెండు జిల్లాలలో పర్యటించి వచ్చిన సయోధ్యవర్గం శాసన సభ్యులు ఎరిశెట్టి లక్ష్మీపురం అధికార పక్షం నివేదికను గురించి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

అధికార పక్షానికి చెందిన ఒకరి బస్సులో ప్రయాణం చేయవలసిన ప్రయాణికుడు గత జనవరి ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కోసం పనిచేశారా లేక అధికారపక్షానికి విలేటిన ప్రత్యర్థి బలపరిచారా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి వుంటుందని, కాంగ్రెసు అభ్యర్థి గత ప్రత్యేక పని చేసినవారికి బస్సులో ముందుగా బోటు కేటాయించుకుంటారని వారు పేర్కొన్నారు.

ఆ జిల్లాలలో భయానక వాతావరణం ఏర్పడినదని, స్థానిక పోలీసు, తదితర ఉద్యోగులు అధికారంలో వున్న వారి ఏజెంట్లు వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు.

బదిలీలు, దూరం తిరిగిన వారిని అణచివేయడంతో సహా అన్నిరంగాలలో అధికారులపైవొత్తిడి తీసుకొని వస్తున్నారని ఈ నాయకులు వివరించారు.

ఆ జిల్లాలో పర్యటించినవారిలో తుక్కింద పేర్కొన్న సభ్యులు వున్నారు:

మాజీమంత్రులు శ్రీయుతులు ఎన్. రామచంద్రారెడ్డి, డాక్టరు ఎం ఎస్ లక్ష్మీనరసయ్య, ఎం.ఆర్ అప్పారావు, పిడతల రంగారెడ్డి, శాసనసభ్యులు జె వెంగళరావు, జి. రాజారామ్, మూర్తిరాజు, ఎం.వి.ఎస్ సుబ్బరాజు, పి. రామమూర్తిపాలరెడ్డి, జగన్నాథరావు, పగడ కొటయ్య, మాదవ, కె రామచంద్రారెడ్డి, జి. నారాయణరెడ్డి, శాసన మండలి సభ్యులు శ్రీ జి. వి సుధాకరరావు, మ. వీరిలింగ చిదంబరరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ జె రామేశ్వరరావు కర్నూలు జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి.

(మిగతా 3 వ పేజీలో)

దేశ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు

అవసరమని బొంబాయి యూనివర్శిటీ స్నాతకోత్సవ సభలో రాష్ట్రపతి ఉద్బోధ

బొంబాయి, ఆగస్టు 21—

వర్తమాన దేశాలలోని ఆధునిక విశ్వవిద్యాలయాలు తమ కార్యకలాపాలను సమాజానికి సేవ, వయోజన విద్యతోసహా జీవితంలోని అన్ని రంగాలకు విస్తృతం చేయవలసి వుంటుందని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు ఉద్ఘాటించారు.

సంప్రదాయ సిద్ధమైన విశ్వ విద్యాలయాలకు మూడు ప్రధానమైన విధులుంటాయని, అవి విద్యాబోధన, పరిశోధన, కొన్ని నిర్దిష్ట రంగాలలో నాయకత్వ శిక్షణ అని రాష్ట్రపతి వివరించారు. అయితే ఆధునిక విశ్వ విద్యాలయానికి తమపై వున్న బృహత్తులైన బాధ్యతలను నిర్వహించడానికి, ఈ కార్యక్రమాలను విస్తృతం చేయడంతోపాటు, సమాజానికి సేవచేయడం, వయోజనులకు విద్యను బోధించడం వంటి రెండు కార్యక్రమాలను అధికంగా చేపట్టవలసి వుంటుందని ఆయన అన్నారు.

రాష్ట్రపతిగా పదవిస్వీకారం చేసినప్పటి నుంచి డాక్టర్ జాకీర్ హుసేన్ మహారాష్ట్రలో పర్యటించడం ఇదే ప్రథమం.

బొంబాయి యూనివర్శిటీ స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ రాష్ట్రపతి పైవిధంగా అన్నారు. బొంబాయి యూనివర్శిటీ పట్టభద్రులకు భారత రాష్ట్రపతి డిగ్రీలను ప్రదానం చేయడం ఇదే ప్రథమం.

విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు రావలసిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితులలో ఏంతైనా కలదని డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు దేశంలో సాంస్కృతిక, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో మార్పు రావడానికి, విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు రావడం అవసరమని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యం సాధించి 20 సంవత్సరాలు గడిచినప్పటికీ మన సాంస్కృతిక, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలలో మార్పు ఎందుకుసాధించలేకపోయాం అని రాష్ట్రపతి ప్రశ్నించారు. అయితే, ఈ ప్రశ్నకు సమాధానం కూడా రాష్ట్రపతే చెప్పారు. విద్యావ్యవస్థ సక్రమంగా లేకపోవడమే ఇందుకు కారణమని డాక్టర్ జాకీర్ హుసేన్ స్పష్టం చేశారు.

విద్యావ్యవస్థ సక్రమంగా లేకపోవడానికి కారణం విజ్ఞానం, విషయ పరిజ్ఞానం లోపం వల్లకాదని, ఆర్థిక లోపం వల్ల కూడా కాదని రాష్ట్రపతి అన్నారు. విద్యావకాశ అభివృద్ధి చేయడానికి సక్రమమైన నాయకత్వం లేకపోవడమే కారణమని అన్నారు

దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణం, జాతీయాభివృద్ధిని సాధించాలంటే మొదటగా దేశంలో ఉన్నత విద్యను పునరుజ్జీవింపజేయాలి. దేశంలో ప్రజలకు సేవ చేయడానికి, దేశాభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేయగల, సుశిక్షితులైన యువతీ, యువకులను ఉన్నత విద్య తయారు చేయగలగాలని రాష్ట్రపతి ఉద్బోధించారు.

అయితే ఈ కృషిలో యూనివర్శిటీ పెక్కు చిక్కులను ఎదుర్కొనవలసి వుంటుందన్న విషయాన్ని రాష్ట్రపతి అంగీకరించారు.

సాంఘికసేవను విద్యలో భాగంగా చేయాలన్న ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసులో రాష్ట్రపతి ఏకీభవించారు.

తొలుత రాష్ట్రపతికి వైస్‌చాన్సలర్ డాక్టర్ పి. వి. చెరియన్, ప్రో వైస్‌చాన్సలర్ డాక్టర్ పి. వి. గజేంద్రగడ్కరి, రెక్టార్ శ్రీ జి. డి. పరీఖ్ బొంబాయి యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ టి.వి. చిదంబరన్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

చైనాలో పోరాటం

షాంఘైకి విస్తరణ

పీకింగ్ ఆగస్టు 21 — చైనాలో మావో అనుకూల వ్యతిరేక వర్గాలమధ్య చెలరేగిన పోరాటం షాంఘైకి విస్తరించినట్టు తెలుస్తున్నది.

కాంటన్‌నగరంలో గత రెండురోజులుగా జరుగుతున్న పోరాటం ఉధృతరూపాన్ని దాల్చినట్టు కూడా వార్తలు వస్తున్నాయి.

మావో అనుసరిస్తున్న ధోరణి మార్క్స్, లెనిన్ విధానాలకు విరుద్ధంగా ఉన్నట్టు జపాను కమ్యూనిస్టుపార్టీ నేడు ప్రకటించింది.

మావోసిద్ధాంతాలను జపాను కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా దుయ్యబట్టడం ప్రప్రథమంగా జరుగుతున్నది.

లారీ ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

కోటాయం, ఆగస్టు 21— ఇక్కడికి సుమారు 15 మైళ్ళలో చెత్తపురూపద్ద నేటి ఉదయం జరిగిన లారీ ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వారిలో ఇద్దరు స్త్రీలు ఒక శిశువు వున్నారు.

1967 ఆగస్టు 22 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ విదియ
తిథి: మ॥ 9-42 పూర్వాభాద్ర: రా॥ 7-16
వర్జ్యం: లేదు

• • •

1967 ఆగస్టు 23 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ తదియ
తదియ: మ॥ 11-24 ఉత్తరాభాద్ర: రా॥ 9-39
వర్జ్యం: ఉ॥ 6-50 నుంచి 7-35 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

చైనా అంతర్యుద్ధం

పీకింగ్ ప్రభుత్వం ఒక వంక స్వదేశంలోని మావో వ్యతిరేకులతో పోరాటం సాగిస్తున్నది మరొక వంక ఇతర దేశాలతో కయ్యానికి కాలు దువ్వుతున్నది. దీనితో చైనాలో పరిణామాలు మరొకసారి ఆసక్తిజనకంగా తయారైనాయి.

ప్రస్తుతం చైనాలో దాదాపు అంతర్యుద్ధాన్ని పోలిన పరిస్థితి ఏర్పడింది. పెక్కు రాష్ట్రాలలో మావో మాట చెల్లుబడి కావడం లేదు. వాటిని తిరిగి తన ఏలుబడిక్రిందికి తెచ్చుకొనడానికి మావో సైన్యాన్ని ప్రయోగిస్తున్నాడు. కొన్ని రాష్ట్రాలు అతని స్వాధీనమైన పని కూడా వార్తలు తెలుపుతున్నాయి.

కాని, ఇంకా కొన్ని రాష్ట్రాలలో మావోకు పెద్ద ఎత్తున ప్రతిఘటనోద్యమం జరుగుతున్నదట. ప్రస్తుతం ఈ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న స్థలం కాంటన్. దక్షిణ చైనాలో అది కీలక నగరం. తిరుగుబాటుదారులు కాంటన్ విమానాశ్రయాన్ని వశపరచుకున్నారట. పరిస్థితి అదుపు తప్పిపోయినట్టు, మావోకు విధేయంగా వున్న సైనిక దళాలు కాంటన్ నగరానికి తరలి వెడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. కాంటన్ నగరం వున్న క్వాంటుంగ్ రాష్ట్రంలోనే కాక, క్వీచౌ, చెకియాంగ్, యున్నాన్ మొదలైన రాష్ట్రాలలో కూడా పెద్ద ఎత్తున అరాజకం ఏర్పడిందట.

"తుపాకి బ్యారెల్ నుంచి రాజకీయాధికారం ఉద్భవిస్తుం"దని మావో సిద్ధాంతం. అయితే, ఈ సిద్ధాంతం చైనాలో ఈనాడు అతనికే ఎదురు తిరిగినట్టుంది. రాజకీయాధికారం కోసం మావో ప్రత్యర్థివర్గం తిరుగుబాటును నడుపుతున్నది. ప్రెసిడెంట్ లియు షావ్ చీ ఈ వర్గానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాయకత్వం వహిస్తున్నాడు. అత్యున్నత స్థాయిలో బయలుదేరిన ఈ చీలిక కమ్యూనిస్టు పార్టీలో, రెడ్‌గార్డులలోనే కాక, ప్రజలలోని అన్ని వర్గాలకు వ్యాపించింది. కర్షకులు, కార్మికులు, మేధావులు మొదలైన వర్గాలన్నిటిలో మావో అనుకూల, ప్రతికూల పక్షాలేర్పడ్డాయి. ఈ కారణంగా ఒక అంతర్యుద్ధం పంటిది కొనసాగుతున్నది.

ఇదేసమయంలో చైనా ఇతర దేశాలను కయ్యానికి కవ్వించడం ఆశ్చర్యంగా కనిపిస్తుంది, ఇప్పుడు సరికొత్తగా దాని చూపు సింహళంపై పడింది. సింహళం మావో బ్యాడ్జీలను నిషేధించిందన్న సాకుతో దానిపై పీకింగ్ ప్రభుత్వం కత్తికట్టింది. ఈ విధంగా ఇటీవలి నెలలలో పీకింగ్ విరోధం తెచ్చుకున్న దేశాలలో సింహళం పదమూడవదట. ఈ జాబితా వారం వారం పెరిగిపోతున్నది.

ఇదికాక, హాంకాంగ్ విషయమై చైనా బ్రిటన్‌తో పెట్టుకున్న విరోధం పతాకస్థాయిని అందుకుంది. హాంకాంగ్‌లో బ్రిటిష్ ప్రభుత్వం మూడు చైనీస్ పత్రికలను నిషేధించినందుకు ఆగ్రహం ప్రకటిస్తూ 48 గంటలలోగా ఆ నిషేధాన్ని ఎత్తివేయాలని, లేకపోతే ఏమో చేస్తానని చైనా బెదరించింది

ఇవన్నీ ఆశ్చర్యకరం, ఆసక్తికరం అయిన పరిణామాలు. వీటి అంతర్యం ఏమైనదీ, వ్యవసానం ఏవిధంగా వుంటుందీ ఇదమిత్థంగా చెప్పడం కష్టం.

చైనా అంతర్యుద్ధాలకు అలవాటుపడిన దేశమే. చక్రవర్తుల కాలంలో కూడా ఎక్కువగా పేరుకు మాత్రమే దేశమంతటా సామ్రాజ్యం విస్తరించి వుండేది. స్థానిక సామంతులు దాదాపు స్వతంత్రులుగానే వ్యవహరించేవారు. కమ్యూనిస్టు పరిపాలన వచ్చిన తర్వాత దేశం తిరిగి ఏకమై బలమైన కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పటికి స్థానికాభిమానాలు సమసి వుండకపోవచ్చు. చైనాలో అంతటా జరుగుతున్న తిరుగుబాట్లకు ఇది కూడా ఒక కారణమేమో సిద్ధాంత విభేదాలు, వ్యక్తిగత వైషమ్యాలకు స్థానికాభిమానాలు కూడా తోడౌతున్నమాట నిజమైతే చైనా ఏక దేశంగా మిగలకపోయినా మిగలకపోవచ్చు. కాని, ఇది ఇప్పటిలో జరగకపోవచ్చు. ప్రస్తుతపు సంఘర్షణలు అసలైన అంతర్యుద్ధానికి నాంది మాత్రమే కావచ్చు.

సస్య రక్షణ

ఎరువుల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రస్తుతం ఒక బోర్డు వున్నది. ఇదే సమయాలో క్రిమి సంహారక ఔషధాల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఒక బోర్డు వుండాలని అరిక పరిశోధన జాతీయ మండలి ప్రభుత్వానికి సిఫారసు చేసింది ఈ సూచన తప్పక పరిశీలించదగింది.

ఎరువుల వాడకం దేశంలో నానాటికి అధికమౌతున్నది. ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపట్ల రైతులు అంతకంతకు అధికోత్సాహం చూపుతున్నారు. వారికి తగు విధంగా మార్గ దర్శకత్వం వహించడం, ప్రోత్సాహం, సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వం విధి.

ఇరిగేషన్ సౌకర్యాలు ఎక్కువచేసి, రసాయనికపు ఎరువులను సరఫరా చేసి, హెచ్చు దిగుబడి ఇచ్చే విత్తనాలను సప్లయి చేసి పంటను వృద్ధిచేసినంత మాత్రంలో మన కర్తవ్యం తీరిపోదు. పండిన పంటను జాగ్రత్తగా పరిరక్షించడంలో కూడా ఎంతో మెలకువ చూపవలసి వున్నది. ప్రస్తుతం దేశంలో పండుతున్న పంటలో పాతికవంతుకు పైగానే ఎలుకలు, తదితర క్రిమి కీటకాదులపాలబడి నశించిపోతున్నది. మొత్తం పంటను ఒక్కగింజకూడా పోకుండా రక్షించడంగాని, ప్రతి పైరు మొక్కను కాపాడడంగాని సాధ్యం కాకపోవచ్చు. కాని, వీలైనంత ఎక్కువ పంటను రక్షించడం,అందుకు తగు చర్యలు తీసుకోవడం మన అవశ్య కర్తవ్యం. ఇందుకు క్రిమి సంహార కౌషధాలను విరివిగా వాడుకలోనికి తీసుకురావాలి. రైతులకు వాటి వాడకాన్ని నేర్పాలి వాటిని చౌకగా సరఫరా చేయాలి. అవసరమైన సందర్భాలలో అందుకు వారికి పరపతి సౌకర్యాలు కల్పించాలి. ఈ విధులన్నీ నిర్వహించడానికి, వ్యవసాయ శాఖలోని ఇతర విభాగాలతో సమన్వయపూర్వకంగా పనిచేయడానికి ప్రభుత్వ రంగంలో ఒక ప్రత్యేక సంస్థ ఏర్పడితే ఎంతైనా ఉపయోగకరం కాగలదు.

ఫిబ్రవరి 30

కుందేటి కొమ్మును సాధించవచ్చు. ఇసుక నుంచి తైలం తీయవచ్చు. మూర్ఖుని మనస్సు రంజింపవచ్చునేమో కూడా కాని, ఫిబ్రవరినెలకు 30 తేదీని చేర్చడం సాధ్యమా?

చేర్చినా, అది ఏనాటికో ఒకనాటికి బయట పడకుండా వుంటుందా? హైదరాబాదుకు చెందిన నూరుద్దీన్ అనే ఇంజనీరింగ్ పట్టభద్రునికి ఇంతే జరిగిందట. అతని స్కూల్ సర్టిఫికెట్‌లో ఏ మహానుభావుడు వేళాకోళాగాని, అతని పుట్టిన రోజును ఫిబ్రవరి 30వ తేదీగా వేశాడట అది ఇన్నేళ్ళకు బయటపడింది.

అతడు ఫిబ్రవరి 29వ తేదీన జన్మించి వుండవచ్చు. లేదా మార్చి 1వ తేదీన జన్మించి వుండవచ్చు. ఫిబ్రవరి 30వ తేదీన జన్మించడానికిమాత్రం వీలులేదు. అందువల్ల అతడు అసలు పుటనేలేదని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చినా ఆశ్చర్యం లేదు.

ఫిబ్రవరి 30వ తేదీయే కాదు, ఫిబ్రవరి 29వ తేదీ కూడా కొందరిని చాలా ఇబ్బంది పెడుతూ వుంటుంది మన ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఫిబ్రవరి 29 వ తేదీన జన్మించారు. అది నాలుగేళ్ళ కొకసారి లీప్ సంవత్సరంలో తప్ప రాదు, అందువల్ల అందరి వలె ఆయన ఏటేటా ఇంగ్లీషు తేదీ ప్రకారం జన్మదినోత్సవం చేసుకొనడానికి వీలులేదు ఇంతే కాదు: ఇంగ్లీషు క్యాలెండరు ప్రకారం ఆయన వయస్సు వచ్చే ఫిబ్రవరి 29వ తేదీ నాటికి 18 సంవత్సరాలే.

పశ్చిమ బెంగాల్‌లో నిర్బంధ వాతావరణం

ఆ రోజు ఆదివారమయింది. నేను ధన్‌బాద్ వెళ్ళవలసి వుంది "ఈ రోజు రైళ్ళు వెడతాయనే గ్యారంటీ ఇవ్వలేము ప్రయాణికులు రైళ్ళను ఆపివేస్తున్నారు" అని హౌరాస్టేషను నాకు టెలిఫోను సమాధానం చెప్పింది. విపరీతమైన వర్షం, కలకత్తా వీధులు జలమయమయ్యాయి కలకత్తాలో "కలోల్" అనే డ్రామా ఒకటి సంవత్సరంపైనుంచి ఆడుతుందని. దాన్ని తప్పక చూడమని నాకు కొందరు మిత్రులు గతంలో చెప్పివున్నారు. ఎలాగూ ప్రయాణం ఆగిపోయింది కాబట్టి డ్రామా చూడవచ్చునను కొని నే హీరోనికి టెలిఫోను చేశాను. రాత్రి 9 నుంచి 12 వరకు ఏసే డ్రామాకు టికెట్లు దొరికాయి ఉరుకుండి చేసేది ఏముందని ఇద్దరం కలకత్తా చూడ రావడాని బయలుదేరాము.

కలకత్తాలో గోడలు ఖాళీగా కనిపించవు రెడ్ గార్డు ఉద్యమాల తర్వాత చైనాలో ఏమి జరుగుతుందో తెలుసుకొనడానికి పీకింగ్ గోడలు ఎలా ఆధారమయ్యాయో అట్లే మన బెంగాలు కథను కలకత్తా గోడలు వెల్లడిస్తాయి అతివాద కమ్యూనిస్టులలో అంతర్గత సంఘర్షణ పొరంభమైన తర్వాతి వారి కథ అక్షరాలా కలకత్తా గోడలపై పోస్టర్లలో కనిపిస్తుంది నక్సల్‌బారి గ్రామంనుండి. అతివాదులలో తీవ్ర అతివాదులనుండి, గోడలపై పోస్టర్లకు కారణం వారేనంటాయి తలాగే అరడజను కొత్త పత్రికలు న్యూసీ ధాంధ్యులో కనుపిస్తాయి అని వారు వదిపేసేవంటారు

బెంగాలీ భావ రావివారికి ఈ గొడవ అర్థం కాదు. నాకూ బంగాలీ భాషరాదాయె కలకత్తామిత్రుడు ఈ పోస్టర్లు పత్రికల సారాంశాలు చెప్పాడు భారత దేశం క్రమిక పద్ధతులకివిరుద్ధమైన వుండక, ఈ దశలో అతివాద కమ్యూనిస్టులు మిశ్రమ మంత్రి వర్గంలో చేరి పనివానికి ద్రోహం చేస్తున్నారనేది ఒకవాదం. మిశ్రమ మంత్రివర్గంలో ఉంటూనే తమ అధికారాన్ని శ్రామిక ప్రజల తిరుగుబాటుకు పనికివచ్చేట్టు వినియోగించి, ఇతరపార్టీలను వంచరి చేయ్యాలని రెండవ వాదం. ఎలాగైతేనేమి నేటి మంత్రివర్గంలో వున్న అతివాదులు రెండవ మార్గం పట్టినట్టున్నారు మిశ్రమ మంత్రివర్గంలో వున్న కమ్యూనిసేతర పార్టీలతోనే కాకుండా, ముఖ్యమంత్రితో అతివాద కమ్యూనిస్టులు నిత్యం పేచీకి దిగారు బంగాల్ ప్రస్తుత మంత్రివర్గం త్వరలో పడిపోనున్నదని అందరు ఎందుకనోమ్ముతున్నారు. మంత్రివర్గం పడిపోవడం తప్పదని, మధ్యంతరపు ఎన్నికలు అనివార్యమని వారు నమ్ముతున్నారు కాబట్టి పార్టీని ఎన్నికలకు సమ్మరంగా తయారు చేస్తున్నట్టున్నారు.

ప్రభుత్వంలో వుండూనే ఆహార సమస్య కొరకు పోరాటమని, నిరుద్యోగ నిర్మూలనకుపోరాటమని. ఇలా వారి కారణాల కోసం బెంగాలంతా నిత్యం అల్లర్లు జరుగుతున్నాయి. అధికారంలో ఉండి ఈ సమస్యలు పరిష్కారం చేసుకొనడానికి అవకాశం ఉండి, ఈ అలర్లు వీరే ఎందుకు నడుపుతున్నారో బాలామందికి అర్థం కావడంలేదు. మిశ్రమ మంత్రివర్గంపై ఎన్నో ఆశలు పెట్టుకొన్న ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నది. కె. జి. నియ్యం చీకటి బజారులో నాలుగు రూపాయల వరకు అమ్ముతుంది.

నవిలేక చాలా ఫ్యాక్టరీలు ఉత్పత్తి తగ్గించి నట్టువల్లను భీదుద్యోగం ప్రబలుతున్నది. ఎత్తుకొనాలని పారంభంలో పని రోజులు ఎకడ్‌బందిగా కనుపించినా. అందగొండితనం. వినుగెత్తి జాన్యం యథాతథమైపోయింది. మనవారు అధికారంలో వున్నారుగదా అనే కార్మికులు మోనోలు కొలదార్లు భూమి ఆక్రమణలు ప్రారంభించారు గాని, క్రమేపీ ఇటి చట్టరహిత చర్యలకు ప్రతిఘటన ప్రారంభ మవుతున్నది

ముఖ్యమంత్రి ఉత్తర్వులకు, కమ్యూనిస్టు మంత్రుల ఉత్తర్వులకు పేచీలు తప్పడంలేదు. కానున పరిపాలన సక్రమంగా లేకపోవడానికి కారణం ఇతరపార్టీల మంత్రులదర్యలేనివి ఢిల్లీలో కాంగ్రెసు పరిపాలన వున్నంతకాలం కమ్యూనిస్టు వ్యతిరేక పార్టీల మంత్రులు పిడకల వదిలి చుకుంటే తప్ప ప్రజలకు ఏమి కి దొరకదని కమ్యూనిస్టు మంత్రులే ప్రచారం ప్రారంభించారు. ఈ కారణాలవల ఒకవైపున నక్సల్‌బారీ పోరాటం పొరపాటని అంటూనే రెండవవైపు రాష్ట్ర వ్యాపితంగా పోరాటాలు లేవనెత్తమని బహిరంగంగానే పిలుపు ఇచ్చారు.

కలకత్తానగరంలో దీని ప్రభావం ఎంత అధ్వాన్నంగా పనిచేస్తుందో పూహించుకోవచ్చు. ఏదో ఒక మూల ఒక మనిషి ఎర్రజండా పూపుతా, అంతే ఒక గుంపు కిణాలలో చేరుతుంది ఇక ఆ వీధిలో అన్నీ బంద్. పోలీసులు ఎట్టించుకోరు. జనం మనకెందుకు తప్పించుకుంటారు బస్సుల్లో, రైళ్ళలో ఓవర్‌లోడ్ చేస్తారు. టిక్కెట్టుండవు అడిగితే ఘెరావ్ చేస్తారు. ఆ రోజు ఆదివారం కాబట్టి ఏమీ ఇలాంటి సరిపడనవలు అరడజను అయినా చూశాము ఆ అల్లర్లలో పాల్గొనే జనం అధికంగా యువకుల్లా కనుపిస్తారు. వీరికి ఈ గలాటలకు ఎవరికి వారు అరాచకంగా కారణం అవుతున్నారేమో అని అనిపిస్తున్నది

అలా తిరిగి డ్రామాకు చేరుకున్నాము. ఎన్నడో పాతకాలంలో కట్టిన హాలులా వుంది. ఒకటిన్నర సంవత్సరాల నుంచి ఒకే నాటకానికి ఈ హాలు వదిలివెళ్ళడానికి కారణమేమిటో తెలియదు. హాలు నిండిపోయింది. వచ్చిన ప్రేక్షకులలో సగంమంది స్త్రీలు కావడం ఒక ప్రత్యేకతగా కనుపించింది: అందులో అధిక సంఖ్యాకులు పేద, తరగతి ప్రభుత్వోద్యోగులుగా కనిపించారు బహుశా రిటయిరయిన శ్రామికులు కనిపించలేదు నిరమాలాగా రైటింగు

శ్రీ
జి. సి. కొండయ్య

ఏర్పాటు చేశారు. సుతీ. కొడవలి చిహ్నాలున్న ఎర్ర పిరికలు తగిలించుకొన్న వాలంటీర్లు దీనిని నిర్వహిస్తున్నారు. ముఖద్వారంలో స్టాలిన్, మావోసేటుంగ్ పటాల బొమ్మలున్నాయి. గేట్లముందు పోలాపోటీలుగా బెంగాలీ పారస్వతం కుప్రాళ్ళు అమ్ముతున్నారు. డ్రామా అతివాద కమ్యూనిస్టు పార్టీ నడపుతున్నా, అతివాదులలో పినక్సల్‌బారి గ్రూపువారిదే ఈ అమ్మకమయ్యే సాహిత్యం అని మిత్రుడు చెప్పాడు.

"కలోల్" అంటే సముద్ర కెరటాల శబ్దం అని అర్థం. కాని దీన్ని "కల్లోలం" అని అందరూ అనుకొనడం నిండాగానేవుంది కుప్పంగా డ్రామాకథ ఇది. దృశ్యం రెండవప్రపంచ యుద్ధానంతరం. ప్రదేశం బొంబాయి, భారత నావిక సైన్యం తిరుగుబాటు. తిరుగుబాటుదారులను స్వాధీనం చేసుకొనడానికి బ్రిటిషు సేనలు ప్రయత్నిస్తాయి సముద్రగర్భంలో ఉన్న నావికులకు, బొంబాయిలో ఈ తిరుగుబాటుకు మద్దతు ఇచ్చి నడిపిస్తున్న కమ్యూనిస్టుపార్టీకిరహస్య సంబంధం ఉంటుంది. ఈ కుట్ర భారత స్వాతంత్ర్యం కొరకు నడుస్తుంది. దీనిని బద్దలుచేయడానికి బ్రిటిషు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలకు కాంగ్రెస్ వారు తోడ్పడుతారు. ఒక కాంగ్రెసువాది విద్రోహంతో మొత్తం రహస్యనాయకులు పట్టుబడి ఉంచబడతారు

ఇదీకథ ఇది ఎంత దారిద్రాత్మక అసత్యమో వేరే చెప్పనక్కరలేదు. రెండవ ప్రపంచ యుద్ధాన్ని ప్రజా యుద్ధమని, సుభాస్‌చంద్రబోసును సామ్రాజ్యవాద ఏజంటు అని, రహస్య వ్యవహారాలలో నడిపేవారిని ఇంగ్లీషు ప్రభుత్వానికి ఎట్టి ఇచ్చివారని కమ్యూనిస్టులపై దారిద్రాత్మక ఆరోపణ ఒకటి ఉన్నది. నావికా తిరుగుబాటుకు ప్రోత్సాహం సుభాస్‌చంద్రబోస్ నిర్మించినఆజాద్ హింద్ ఫౌజ్‌పై ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో ఆగస్టు విప్లవంలో కాంగ్రెసు విముఖ్యమైన వున్నది. చరిత్ర ఇదయితే దీనిని తిల్లక్రిందులు చేసి ఆ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులు గాను. ద్రోహం చేసింది కాంగ్రెసు వారు గాని చిత్రించడం సాహసోపేతమవాలి.

ఇక సంభాషణలు. పాత్రలు సృష్టిలో కాంగ్రెసును దేశద్రోహుల ఏజన్సీగా హేయమైన నాటకీయ చిత్రించడం కమ్యూనిస్టులు మినహా మానవులకు ఇంకో పార్టీ లేనట్టు చెప్పబడింది. అంతేకాదు, పట్టసమ్మతమైన ఉద్యమాలు, ఆందోళనలు, అర్థంలేని హేళన క్రింద చిత్రించి దౌర్జన్యం, హింస, విధ్వంసం, రైళ్ళు పడగొట్టడం, వర్గ రాజకీయ విముక్త కార్యక్రమం అని చెప్పబడింది చేతిబాంబులు ఆసిడ్ సీసాలు విరివిగా వాడబడినాయి తుపాకుల పోరాటం ఉండనేశింది. ఈ డ్రామా ఎంత దారితాకాక అసత్యమో నేటి బెంగాలు సంఘటనలకు అంత ప్రోత్సాహకమనే చూస్తున్నంతసేపు మనస్సుకు వస్తున్నది.

తెలివారి ధన్‌బాద్‌కు ట్లాక్ ఎక్స్‌ప్రెస్ ఎక్కడను హౌరా వదలింది రైలు. పారిశ్రామిక ప్రాంతం దాటుకొని ఎడమైళ్ళ దూరాన్ హుందూన్ మోటరు ఫ్యాక్టరీ దగ్గరకు చేరగానే ఆగిపోయింది. ఎవరో గొడవ లాగారు. జనం తప్పుడు తప్పులుగా దిగి వెడుతున్నారు ఇది పరిస్థితి "ఖాయిదా" హౌరా, సీల్దాలను బంధ బయలుదేరే అన్ని రైళ్ళ గతి ఇంతేనట ఎర్రజండాలో ఎవరు చేసేవారు టిక్కెట్లు లేకుండా రైళ్ళు ఎక్కడము, ఎక్కడి కావాలంటే అక్కడ గొలుసులాగి దిగిపోతూండడము సామాన్యమైన సంగతి అన్నారు.

హౌరా-ధన్‌బాద్ సెక్షన్‌లో ఎలక్ట్రిక్ రైళ్లు నడుస్తాయి పారిశ్రామిక ప్రాంతం కావున ఈ వసతి కలిగించి వుంటారు. రైలు కదిలింది. రెండుమైళ్ళు వెళ్ళిందోలేదో తిరిగి ఆగిపోయింది "ఫ్లీ తిలపులు మూసివెయ్యండి, రాళ్ళు కొడతారు. లోపలికి వచ్చి దోచుకుంటారు. "క్విక్ కిక్" అని అరెంజిస్లు అరవాయి. రైల్వేలైన్లపైన ఒకవందమంది కూర్చున్నారు. ఎర్రగుడ్డ బ్యానర్ ఒకటి. జెండా ఒకటి నాటారు, "తిండిపెట్టలేని కేంద్ర ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి" ఇలాంటివే కేకలు-అరుపులు పోలీసులు నవ్వుతూ ప్రక్కన నిలబడ్డారు. "ఇంతెల్లాగు రైళ్ళుపోవు ఎదబోతే సరిపోతుంది గదా అనుకుంటున్నారు రైలే వుద్యోగుల. ఎందుకిలా అవుతారని ఒక్కరైనా ప్రశ్నించేవాడులేడు. అలవాటయిపోతుంది. కానున టిఎస్ చేద్దామని రైలింగ్ పెట్టెకువెళ్ళాను" తిండి తిరుపు పెట్టి పంపుతామన్నారు అనునంతే? స్వాతంత్ర్యం వచ్చిందికదా? అందులో బెంగాలుకు పరాభవం వచ్చే నిందిగదా ప్రజలు చెప్పినట్టు పోవాలి" అని ఒక వ్యంగ్యోక్తిని వినిపించాడు సర్వదు.

లాభం లేదనినేనును కలకత్తా చరితేకదా ఏదైనా అలోచించడం రోడ్డుప్రక్కన పెట్టి వట్టుకొని గంటల తరబడి నిలబడ్డాను. బస్సులు, లారీలు కుప్పలు తిప్పలుగా గుంపులను వేసుకొని బెంగాలు భాషలో ఏదేదో అరుస్తూ అల్లరిగా రోడ్లపై వెడుతున్నాయి. ఎవరూ ఆపేటట్టులేదు. ధైర్యంచేసి ఒక ప్రయివేటు కారును ఆపాను. నా దీనావస్థ చెప్పాను. ఆయన నన్ను కలకత్తాలో పారేశాడు. కాదులో ధన్‌బాద్ వెళ్ళకండి మొత్తం 175 మైళ్ళు క్రిక్కిరిసిన పారిశ్రామిక ప్రాంతం బరద్వాన్ దుర్గాపూర్ అసన్‌సోల్ లాంటి బొగ్గు ఉక్కు ప్రాంతమది మైదాన్. సమ్మెలు. రైళ్ళు ఆపడాలు అంతా అల్లరేఅన్నాడా కాదుమిత్రుడు. కాంగ్రెసుప్రభుత్వం వుంటే ఆహార కొరతకు, ధరల పెరుగుదలకు నిరుద్యోగానికికారణం దాని నెత్తిన రుద్దవచ్చు ఇప్పుడు కాంగ్రెసు వ్యతిరేకుల రాజ్యమేకదా ఇక్కడ అని నేను వ్రశ్నించాను, ఎవరేమిచేయగలరు: రెండెండ్లు కొన్ని ప్రాంతాల కరువుతో మరీ తరుగుపోయే ప్రభుత్వాలు మారవచ్చుగాని ఉత్పత్తి ఎలా పెరుగుతుందంటే బెంగాలీలో ఇంతదరలు ఇంతాలు మాట్లాడుట ఇంతకడువు నిరుద్యోగం మేము చూడలేము ఢిల్లీప్రభుత్వం ఏమిచేయగలదు దాని శేమయినా ప్రత్యేక ఎంటు లాలన్నాయా మాకు తగినంతపంపిందనుకో ఇదంతా రాజకీయ కుట్ర లాగుందండి ప్రజల అసంతృప్తిని ఢిల్లీపైకి మరలించడం మిశ్రమమంత్రివర్గంఅంగీకారంతో ఇదంతా జరుగుతుంది. కానున, చిన్న పార్టీలను బెదరగొట్టడానికి ఈ గల్లంతు లేవనెత్తారంటే అని ఆయన సమాధానం. "ఆ పార్టీ అంటారు దీనికి మూలం?" అని నేనన గానే "మంత్రివర్గంలో వున్న పార్టీ?" ఓహో అలాగా" అని నేను ఏదో చెప్పబోయేలోగా కాదు ఈ వీధిలో వెళ్ళకూడదు అక్కడి అల్లరి జరుగుతోంది" అని పోలీసు కానిస్టేబులు హెచ్చరించాడు.

అచిరకాలంలో ఇండియా ఆర్థిక పురోగతి

పంచవర్షప్రణాళికల శకాలలో, సామాజిక వ్యవస్థలో విపరీత పరిణామాలను తెచ్చి, పలువిధ రీతులు త్వరితగతిగా ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు ఉక్కు కారణమయిందని ప్రతీతి, ఇక ఈ శతాబ్దిలో మానవ సమాజాన్ని నిష్పక్షపాతమైనపద్ధతిగా మార్చివేయడానికి రసాయనాలు దారితీస్తున్నవని అంటున్నారు.

అభివృద్ధి చెందిన దేశాలలోనే. పెట్రోలియం సంబంధమైన రసాయనాల తయారీ ఈ శతాబ్ది రెండవదశాబ్దం చివరిప్రాంతంలో ఆరంభమయింది. కృత్రిమనూలు కృత్రిమ రబ్బరు ప్లాస్టిక్. రసాయనికపు పెరుపులు. వీటిని ఈ రకమైన రసాయనాలలో చేరుస్తూ ఉంటారు. అతి చురుకుగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలలో, ఈ పెట్రోలియం సంబంధమైన రసాయనాల పరిశ్రమ ఒకటి. ప్రకృతిసిద్ధంగా లభించే పదార్థాల ద్వారా తయారయ్యే రసాయనాలలో ప్రపంచం మొత్తంమీది ఈ రకం రసాయనాలు సూటికి అరవైపాళ్ళు ఉంటున్నాయి.

భారతదేశంలో ఈ పెట్రోలియం సంబంధమైన రసాయనాలు చాలా ప్రాధాన్యం వహిస్తున్నాయి. అందుకు ముఖ్య కారణాలు రెండు:

ఒకటి: వ్యవసాయాభివృద్ధి సాధనకు అవి ఎంతగానో తోడ్పడడం, పర్యావరణకు

శ్రీ
అశోక మెహతా
(కేంద్ర ప్రభుత్వ ప్రణాళికలు, పెట్రోలియం, రసాయనాలు, సాంఘిక సంక్షేమశాఖల మంత్రి

గాను, క్రిమి సంహారక ద్రవ్యాలు, ఎలుకలు, పందికొక్కులవంటి వాటిని చంపే మందులు ఎంత ముఖ్యమయినవో, ఈనాడు బాగా గుర్తించారు. పొలాలకు నీరు సరఫరా చేయడంలోను, దుబుగు పాడుదలవిషయంలోను మంచివీటిని సరఫరా చేసేందుకు ప్లాస్టిక్ గొట్టాలు ఉపయోగంలోకి వస్తున్నాయి.

ఇక రెండు: ఇప్పటివరకూ దిగుమతి చేసుకుంటున్న పదార్థాలకు, వస్తువులకు, ఇక్కడి దేశంలోనే ప్రత్యామ్నాయాలను సృష్టించడంలో ఈ పెట్రోలియం సంబంధమైన రసాయనాలు ప్రముఖపాత్ర వహిస్తాయి. దేశంలో ఈ పరిశ్రమను గనుక ఉక్కుగా అభివృద్ధి పరచినట్టయితే, ప్రస్తుతం దిగుమతుల కోసం సాలీనా వెచ్చిస్తూన్న 200 కోట్ల రూపాయలను ఆదా చేసుకోవచ్చునని అంచనా తేలింది. ఉదాహరణకు మూడవ ప్రణాళికా కాలంలో, ప్రతి దిగుమతులకై సాలీనా 80 కోట్ల రూపాయలు ఉన్నిగా ఎగుమతుల కోసం 17 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తూ వచ్చాము. అలాకాక కృత్రిమమైన వేర్వేరురకాల నూలు దారినంత దేశంలోనే తయారయ్యే ఎడంలో ఈ దిగుమతులను ఎంతగానో తగ్గించడానికి వీలవుతుంది.

ఆవుల సరుకుల ఎగుమతులు పెరగాలన్నప్పటికీ ఈ కృత్రిమమైన నూలుఉత్పత్తి అభివృద్ధిపరచడం అవసరం చాలా ఎడెకాలలో ఈనాడు పూర్తిగా పత్తి నూలుతోనో, ఉన్నితోనో తయారయిన వాటికి పెరుగుతున్న కృత్రిమమైన నూలు కలిసిన రకాల వస్త్రాలకే గిరాకీ హెచ్చుగా వుంటున్నదని.

కాక తైలాలు. ఎండుకొబ్బరి. జంతువుల కొవ్వు. వీటి దిగుమతులను నిలిపివేయడానికి కూడా. పెట్రోలియం సంబంధమైన రసాయనాల పరిశ్రమను అభివృద్ధిపరచడం అవసరమవుతుంది. ఆహార పదార్థాలలో వినియోగానికై కాకతైలాలు మనకు దారినంతగా దేశంలో లభ్యమవడం లేదు. మురికి పోగాడేదుకు ఉపయోగపడే కృత్రిమ పదార్థాలు ప్రధానంగా కొద్ది సంవత్సరాలేఅయినా సబ్బుల పరిశ్రమలో బహు విరివిగా చలామణి అవుతున్నాయి ఇప్పుడు వీటి తయారీ కనుపరిమైన ముడి పదార్థాలలో హెచ్చుభాగం మనం దిగుమతి చేసుకుంటున్నాము. అయితే, మనం దిగుమతి చేసుకొనే నూలెకయ్యే ఖర్చుకంటే. ఇది చాలా తక్కువే కొబ్బరినూనె జంతువుల కొవ్వు వంటి సరుకులను దిగుమతి చేసుకొనడానికై ప్రస్తుతం. సాలీనా 13 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాము. దీని బదులు కేవలం ఏడు కోట్ల రూపాయల పెట్టుబడితో, మన కవసరమైన పదార్థాలను ఇక్కడ దేశంలో నే తయారుచేసుకోగలం.

సాధించిన ప్రగతి

పెట్రోలియం నుంచి రకరకాల రసాయనాలను తయారుచేసే ప్రయోగశాలమైన ఫ్యాక్టరీలలో మొదటిది ట్రాంబేలో, 1966 సంవత్సరాంతానికి ఉత్పత్తి ప్రారంభించింది. దీనికంటె పెద్ద ఫ్యాక్టరీ ఒకటి మహారాష్ట్రలోనే, థాణా అనేచోట పూర్తి కావస్తున్నది. 1967 ఉత్తరార్థ భాగంలో ఇక్కడ ఉత్పత్తి మొదలవుతుందనుకుంటున్నారు. ఇప్పటివరకు వాడుకలో వున్న, అరిదెక్కువయిన ముడి పదార్థాలతో ఉత్పత్తి అగుంచే కర్మాగారాలను అధికోత్పత్తికి వీలుగా విస్తరపరచడానికి తవకగా లభ్యమయ్యే పెట్రోలియంను, దానినుంచి తయారయ్యే రసాయన ద్రవ్యాలను, ముడి దారాలుగా చేసుకుని, తద్వారా ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకుని, తయారయ్యే పరకలు పోటీకి నిలబడిగలిగి నలిగి వుండేలు మనుకునేందుకు వీలు కల్పించడమయింది.

పెట్రోలియం సంబంధమైన రసాయన పదార్థాలను తయారుచేసే కర్మాగారాలు, ప్రస్తుతం ట్రాంబే థాణా కోటా, మెబూరు, తూత్తుకుడి, బరోడా, ముంబాయి, కలకత్తా, మోదినగర్ లలో ఎన్నాయి వీటన్నిటికి కలిపి 200 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమయింది. ఇక్కడ తయారయ్యే పరకలు దేశమంతటా. జవుళి, ఇంజనీరింగ్, రసాయనాల పరిశ్రమలవంటి వాటిలో ఉపయోగపడుతున్నాయి. బరోడాలోను, బరోనీలోను ఉన్న ఉమడు శుద్ధి కర్మాగారాల ఎక్కనే పెట్రోలియం సంబంధమైన రకరకాల రసాయన ద్రవ్యాలను తయారుచేసే పెద్ద కర్మాగారాలను నెలకొల్పాలని సంకల్పం. 100 కోట్ల రూపాయలు ఖర్చుతో బరోడాలో ఏర్పాటుచేయవలసిన కర్మాగ

దేశంలో సుదృఢంగా ప్రజాస్వామ్య వ్యవస్థ

ఆలిండియా రేడియో నిర్వహించిన గోష్ఠిలో వివిధ పార్టీ నాయకుల అభిప్రాయం

న్యూఢిల్లీ ఆగస్టు 20—

దేశప్రజల జీవన విధానంలో ప్రజాస్వామ్యం సుదృఢంగా నెలకొన్నదని. అయితే దానినింకా అభివృద్ధి చెందించవలసిన అవశ్యకత వున్నదన్న కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ అభిప్రాయంతో దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు నేడు ఏకీభవించారు.

"ప్రజాస్వామ్య వ్యవస్థను ఏ విధంగా అభివృద్ధి చెందించాలి" అన్న అంశంపై ఆలిండియా రేడియో నిర్వహించిన పదమ్సులో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఈ పదమ్సుకు అధ్యక్షుడుగా వ్యవహరించిన శ్రీ చవాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను దేశప్రజలు అంగీకరించారని. త్వరితంగా ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధి చెందగలదనడంలో ఎట్టి సందేహం వుండబోదని అన్నారు.

ప్రస్తుతం దేశం ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదని అందువల్ల కేవలం రాజకీయ నాయకులేకాకుండా ప్రజలందరు ప్రజాస్వామ్యవ్యవస్థను ఎటిట్టం చేయడానికి గట్టి కృషి చేయాలని శ్రీ చవాన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎస్.ఎస్. ద్వివేదీ (పి ఎస్.పి). ఎం.ఎల్ కొండా (జనసంఘం). దయాభాయి పటేల్ (స్వతంత్రపార్టీ) రామసుబగ్ సింగ్ (కాంగ్రెసు). ఎస్. వి. ఘట్టే (ఇండిపెండెంటు). ఏ. కె. థామస్ (ఆర్ ఎస్ పి) నాయకులు మిశ్రవాద కమ్యూనిస్టు). ఎస్ ఎ డెసాయి (డి ఎం. కె). ఆనందన్ నంబియార్ (అతివాద కమ్యూనిస్టు). జి. ముకర్జీ (ఎస్. ఎస్. పి). జె. బి. కృపలానీ (ప్రభృతులు ఈ పదమ్సులు పాల్గొన్నారు.

శ్రీ ఘట్టే మాట్లాడుతూ. ఇటీవల రాజకీయ పక్షాలు తరచుగా పార్టీలు మారే తత్వాన్ని గుర్తించి ప్రస్తావించారు. ఇటి పరిణామాలు రాజకీయ అస్థిరత్వం ఏర్పడగలదని అంచనా వల్ల అన్ని రాజకీయ పార్టీలు సంయుక్తంగా ప్రవర్తన నియమావళి రూపొందించాలని ఆయన సూచించారు.

ఆచార్య కృపలానీ మాట్లాడుతూ. ఎన్నికలలో గెలుపొందడానికి కులాల్ని వాడడం ఒక విధమైన అవినీతి అన్నట్లుగా ప్రకటించాలని అన్నారు.

ఎస్ ఎస్ పి నాయకుడు ప్రసంగిస్తూ ఇండియాలో ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతున్నదని అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాల రక్షణకు మధ్యతరగతి వర్గాలు గైకొనాలని ఆయన సూచించారు

బ్రిటన్‌కు చైనా అల్టిమేటం

హాంకాంగ్‌లోని కమ్యూనిస్టు పత్రికల నిషేధంపై

హాంకాంగ్. ఆగస్టు 20—హాంకాంగ్‌లో 17వ తేదీన మూడు కమ్యూనిస్టు వార్తా పత్రికల ప్రచురణను నిషేధిస్తూ జారీచేసిన ఉత్తర్వును 48 గంటలలో ఉపసంహరించుకోవాలని బ్రిటన్‌కు చైనా నేటి రాత్రి "అల్టిమేటం" ఇచ్చింది.

ఈ అల్టిమేటమ్ నోటీసును పీకింగ్‌లోని బ్రిటిష్ దౌత్యోద్యోగి డోనాల్డ్ హ్యాన్‌కు నేటిరాత్రి అందజేసినట్లు పీకింగ్ రేడియో వెల్లడించింది

టిన్ వాంగ్‌యాత్ పానో. ది హాంకాంగ్ ఈవెనింగ్ న్యూస్. ది ఆఫరీ సూన్‌న్యూస్ పేపర్లను ఆగస్టు 17 నుంచి ప్రకటించడం ఆపుచేయాలని హాంకాంగ్ హైకోర్టు ఉత్తరువు జారీ చేసింది ఈ పత్రికలకు చెందిన ప్రింటర్స్, పబ్లిషర్స్ మీద కోర్టులో దావా జరుగుతున్నందున ఈ ఉత్తరువు చేయబడింది.

మరుసటి రోజు కోర్టు ఉత్తరువులను ధిక్కరిస్తూ ఈ మూడు పేపర్లు కలసి ఒక పదిహేనను తీసుకొచ్చాయి. మావో చింతన ధారను పార్శ్వమైనవిని మార్గాలద్వారా వెలుగులోకి తీసుకురావిస్తున్నట్లు ఆ పత్రికలలో అవి ప్రతిజ్ఞ చేశాయి.

పత్రికలను మూసివేయడం భద్రతకు రేకెత్తించేదని అందుచేత తాము అత్యవసరమైన తీవ్ర నిర్ణయము తెలుపుతున్నట్లు చైనా బ్రిటన్‌కు అందజేసిన తన నిరసనపత్రంలో తెలియజేసింది.

గత రెండు మాసాల నుంచి వలస పాలకులు హాంగ్‌కాంగ్‌లో అనేక మంది దేశభక్తులైన పత్రికేతరులను, వార్తాపత్రికల నిర్వాహకులను అరెస్టు చేసినట్లు ఆ పత్రంలో తెలియజేయబడింది. కమ్యూనిస్టు పత్రికలను చూచి వారు కలవితులవుతున్నట్లు వాంగ్లు పేర్కొనడం జరిగింది.

ఆగస్టు 19 న హాంకాంగ్ ప్రభుత్వం ద్వారా మూసివేయబడిన పత్రికలకు సంబంధించిన 34 మంది వర్కర్లను అరెస్టు చేయడానికి పైకులను. పోలీసులను పంపించినట్లు ఆ పత్రం వెల్లడించింది.

మూడు పత్రికలకు చెందిన 19 మంది విలేకరులను, 34 మంది వర్కర్లను విడుదల చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి. హాంకాంగ్ అధికారులకు ఇక 48 గంటలు మాత్రమే గడువు ఉన్నట్లు ఆ పత్రం హెచ్చరించింది. లేని పక్షంలో అటు పిమ్మట జరుగబోయే పరిణామాలన్నిటికి బ్రిటిష్ ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని ఆ పత్రం బెదిరించింది.

విమాన ప్రయాణీకుని ఆత్మహత్య

బొంబాయి విమానాశ్రయంలో సంఘటన

బొంబాయి. ఆగస్టు 20— ఢిల్లీనుంచి ఎయిర్ ఇండియా విమానంలో బొంబాయికి వచ్చిన చైనా ప్రయాణీకుడు నేటి ఉదయం వేకువజామున ఆత్మహత్య చేసుకున్నాడు. అతను పేరు యోవెన్ పిన్. అతని తైవాన్ పౌరుడని అనుకుంటున్నారు.

విమానాశ్రయంపై లభించిన సమాచారాన్నిబట్టి ఢిల్లీనుంచి ఈ ప్రయాణీకుడు వచ్చింది వేయబడుతున్నాడు. అతనివద్ద గల ప్రయాణ అనుమతి పత్రాలు లేనందున ఢిల్లీకి తిప్పి పంపబడుతున్నాడు.

ఈ ప్రయాణీకుడు ప్రయివేటు గదిలోకి వెళ్ళి వెక్కైతో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది

సెప్టెంబర్ అయిదవ తేదీన రాష్ట్రపతి జాకిర్ హుసేన్ నాగార్జునసాగర్ సందర్శన

హైదరాబాద్. ఆగస్టు 20 — రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ సెప్టెంబర్ 5 6 తేదీలలో నాగార్జునసాగర్ సందర్శిస్తారు.

ఆయన రేపు బొంబాయివెళ్ళి 24వ తేదీన ఇక్కడకు తిరిగివస్తారు. అ త్యాత వారం రోజులపాటు పెక్కు సాంఘిక. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వీటితో కలసి పండారిగిస్తారు.

కలకత్తా ఆగస్టు 20— తూర్పు రైల్వే లోని గరగ్‌పూర్ వెస్టర్న్ సెయిల్‌రాక్ కర్మాగారపు ప్రధాన ద్వారం వద్ద ఎయిర్ సస్తున్న గూడ్స్ రైలుకు చెందిన మూడు బోగీలు నిప్పు పట్టాలు తప్పాయి. ఈ సంఘటన జరిగిన ప్రదేశం హౌరాకు 42 కిలోమీటర్ల దూరంలో వున్నది.

మావో వర్గంలో ముసలం

తైపే. ఆగస్టు 20— చైనా రక్షణ మంత్రి లిన్‌పియావో మావోపేటుంగ్ పక్షమణి చింగ్-చింగ్-లమధ్య విభేదాలు పొడచూపినట్టు తైవాన్ గూఢచారి వర్గాలవారు తెలియజేశారు.

ఈ వార్తను తైవాన్ అధికార వార్తా సంస్థ తెలియజేసింది.

చైనా నౌకాదళం రాజకీయోద్యోగి తొలగింపు

న్యూఢిల్లీ. ఆగస్టు 20— చైనా నౌకాదళానికి చెందిన రాజకీయోద్యోగిని అడ్మిరల్ సు చెన్ హో తొలగించినట్టు చైనా నుంచి ఇక్కడకు అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

ఈ కొత్త ఏర్పాటు ప్రకారం నౌకాదళానికి ఒక రాజకీయోద్యోగికి బదులుగా ఇద్దరు ఉద్యోగులుంటారు. ఒకరిపై మరొకరికి అధికారం వుండడానికి వీలుగా ఈ మార్పు చేయబడినట్టు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్రానికి త్వరలో ప్రైస్ కౌన్సిల్ ఏర్పాటు

శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి

నెల్లూరు, ఆగస్టు 20— ఆంధ్రప్రదేశ్‌కు త్వరలోనే ఒక ప్రైస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర కార్మిక, సమాచారశాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఎడిటర్లు, మేనేజర్లు. కరస్పాండెంట్ల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో ఒక పదమ్సు హైదరాబాదులో జరుగుతుంది. ఈ పదమ్సు జరిగే తేదీని త్వరలో నిర్ణయిస్తారు.

ఇందిరకు రాఖీలు

న్యూఢిల్లీ. ఆగస్టు 20— "రక్షాబంధన్" దినోత్సవం సందర్భంగా పలువురు బాలబాలికలు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని ఆమె మణికట్టుకు రాఖీలు కట్టారు.

"స్నేహా అమర్ రహే". "ఇందిరా గాంధీ జిందాబాద్" అనే నినాదాలను బాలలు పలుసార్లు చేశారు.

ఈ సందర్భంగా పలువురు నేడు శ్రీమతి గాంధీని కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

లండన్‌లో అమెరికా ఎంబసీపై కాల్పులు

నీగ్రోలపై దౌర్జన్యాన్ని మానాలని హెచ్చరిక

లండన్. ఆగస్టు 21—

అమెరికా నీగ్రోలకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలని. వారిపై అత్యాచారాలను మానాలని హెచ్చరిస్తూ గతరాత్రి ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంపై మెషిన్‌గన్‌తో కొందరు కాల్పులను జరిపారు

ఈ కాల్పులవల్ల రాయబార కార్యాలయంలోనివారు ఎవరూ గాయపడలేదు. ద్వారాలు కిటికీల అద్దాలు పగిలిపోయాయి. నిన్న అర్ధరాత్రికి ఒక గంట ముందు ఈ దాడి జరిగింది.

కారులో మెషిన్‌గన్‌తో వచ్చిన కొంతమంది ఈ దాడి జరిపారు. వారు రాయబార కార్యాలయం గోడపై అంటించిన పత్రంలో. అమెరికా నైతికులు నీగ్రోలను కడు పోరంగా చంపుకున్నారని ఈ హత్యాకాండను మానాలని, అమెరికాపాస్టు తర్యలను ప్రపంచ వ్యాప్తంగా విరసిస్తున్నారని నీగ్రోలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరారు.

ఈ పత్రంపై విప్లవ సంఘటన కమిటీ అని వ్రాయబడి ఉన్నది.

ఈ కాల్పులు జరిగిన కొద్ది క్షణాలలో మధ్య లండన్‌లో ఈ రాయబారకార్యాలయం ఉన్న సలవికి పోలీసులు వచ్చి కాల్పులను తీసుకొచ్చిన వారి నుంచి సమాచారాన్ని రాబట్టారు. బ్రిటిష్ తయారీ తెల్లపోర్డు కారులో ఈ రాయబార కార్యాలయంపైదాడి చేసినవారు వచ్చారట.

రాయబార కార్యాలయం లోపల తొమ్మిది పది షెల్లు పడినాయని తెలుస్తున్నది

డిటెక్టివ్‌లు ఈ విప్లవ సంఘటన కమిటీ ఉద్యమకారులు జారుకోకుండా ప్రయత్నిస్తున్నారు.

భారతదేశపు ఋణభారం

బోన్నా. ఆగస్టు 21— భారతదేశం విదేశాలనుంచి పొందే ఋణాలలో సరుకు బదిగతం వడ్డీలెల్లించడానికి పాతబాకీలు తీర్చడానికే సరిపోతున్నదని భారతదేశపు ఎగుమతులలో వాటిలో ఒకభాగం కూడా ఈ వడ్డీలకే సరిపోతున్న దని శ్రీ మురార్జీ దేశాయి తెలిపారు.

ఇక్కడ అంతర్జాతీయ విలేకరుల క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ విదేశాలనుంచి ఎక్కువ ఋణ సహాయం భారతదేశ ఇబ్బందులను తీర్చగలదన్నారు.

ఈ కాల్పులవల్ల రాయబార కార్యాలయంలోనివారు ఎవరూ గాయపడలేదు. ద్వారాలు కిటికీల అద్దాలు పగిలిపోయాయి. నిన్న అర్ధరాత్రికి ఒక గంట ముందు ఈ దాడి జరిగింది.

కారులో మెషిన్‌గన్‌తో వచ్చిన కొంతమంది ఈ దాడి జరిపారు. వారు రాయబార కార్యాలయం గోడపై అంటించిన పత్రంలో. అమెరికా నైతికులు నీగ్రోలను కడు పోరంగా చంపుకున్నారని ఈ హత్యాకాండను మానాలని, అమెరికాపాస్టు తర్యలను ప్రపంచ వ్యాప్తంగా విరసిస్తున్నారని నీగ్రోలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరారు.

ఈ పత్రంపై విప్లవ సంఘటన కమిటీ అని వ్రాయబడి ఉన్నది.

ఈ కాల్పులు జరిగిన కొద్ది క్షణాలలో మధ్య లండన్‌లో ఈ రాయబారకార్యాలయం ఉన్న సలవికి పోలీసులు వచ్చి కాల్పులను తీసుకొచ్చిన వారి నుంచి సమాచారాన్ని రాబట్టారు. బ్రిటిష్ తయారీ తెల్లపోర్డు కారులో ఈ రాయబార కార్యాలయంపైదాడి చేసినవారు వచ్చారట.

రాయబార కార్యాలయం లోపల తొమ్మిది పది షెల్లు పడినాయని తెలుస్తున్నది

డిటెక్టివ్‌లు ఈ విప్లవ సంఘటన కమిటీ ఉద్యమకారులు జారుకోకుండా ప్రయత్నిస్తున్నారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా రాష్ట్రంలో ఆందోళన

వివిధ సంస్థల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. ఆగస్టు 21— దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 11వ తేదీన 28 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు జరిపే నిరవధిక సమ్మెకు బలపరుస్తూ రాష్ట్రమంతటా సంయుక్తంగా ఆందోళన జరపడానికి 18 కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది. బ్యాంకి ఉద్యోగులు. భీమా ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు నిన్న సాయంత్రం ఒక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించాయి.

జీవన వ్యయ సూచికకు అనుగుణంగా కరవుభత్యం పెంచాలని, ధరల పెరుగుదలను బట్టి వేతనాలను సర్దుబాటు చేయాలని, జీవన ప్రమాణం పడిపోకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు చాలాకాలంగా అర్థిస్తున్నారు.

ఈ ఆందోళనను సక్రమంగాను, సమర్థవంతంగాను నిర్వహించడానికి ఈ ప్రతినిధులు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి కన్వీనర్‌గా ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

ముగ్గురు. అంతకంటే ఎక్కువమంగానం గలవారికి కుటుంబనియంత్రణను తప్పనిసరి చేయాలన్న కేంద్ర ప్రభుత్వం సూచనను బలవంతపు నిర్బంధాన్ని ప్రతిఘటించాలని కేరళ ప్రభుత్వాన్ని ముస్లింలీగ్ కోరినట్టు కాలికట్ వార్త.

అధికారపక్షం పక్షపాతవైఖరి

(1 వ పేజీ తరువాయి)

ఈ బృందం వారు 17 నుంచి 20 వతేదీ వరకు కర్నూలు, అనంతపురం జిల్లాలలో పర్యటించి, స్థానిక కాంగ్రెసు కార్యకర్తలతోను. మరి పలువురితోను చర్చలు జరిపారు.

ఆ జిల్లాలలో రాజకీయ. ఆర్థిక పరిస్థితిని గురించి స్థానికంగా వున్న ప్రముఖులతో చర్చలు జరిపారు.

ఏకపక్ష. వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగావుండే ప్రజాస్వామ్య పరిపాలన ఏర్పడవలసిన ఆవశ్యకతనుగురించి ఈ పరిశీలక బృందంవారు నొక్కిచెప్పారు.

అధికారంలో వున్నవారి "పక్షపాత దృష్టి"ని గురించి విస్తృతపడవలసిన పంచుటవలను కొంతమంది తమ దృష్టికి తీసుకొని వచ్చినట్టు వీరు పేర్కొన్నారు.

అధికారపక్షం పిలిచిన "ఇఫ్తారు పెండ్లు" అని పిలవబడే వారికి వ్యతిరేకంగా కాంగ్రెసు అభ్యర్థులను బలపరిచిన కార్యకర్తలపై దౌర్జన్యాలు జరుపుతున్నట్టు ఏర్పాడులు వచ్చినవని ఆ బృందం తెలియజేసింది.

తమవర్గం వారు చేసిన రాజకీయ హత్యలను బయటకు రాకుండా చేస్తున్నారని. నిందితులను విరుద్ధంగా తమ కిష్టులైన వారికి ఎన్ను ఎర్పిట్లు ఇస్తున్నారని కూడా వారు తెలియజేశారు ముఖ్యంగా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో అగ్రస్థానాలలో వున్నవారికి ఇట్టి పౌరకార్యాలు లభిస్తున్నవని వారు పేర్కొన్నారు.

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినవారి కొర్కెపై ఉపాధ్యాయులను విద్యామంత్రుల ఉపసంఘం బదిలీచేయడం జరిగినదని కూడా వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

భూమి శిస్తు బిల్లుకు వ్యతిరేకత

కొత్త భూమి శిస్తు బిల్లుకు పలువురు తమ వ్యతిరేకతను తెలియజేశారని ఈ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ రెండు జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలు - ముఖ్యంగా విద్యుత్తు. ఇరిగేషన్ విషయంలో - చాలా మందకొడిగా అమలుజరపడం పట్ల ఆ జిల్లాలలో పలువురు విమర్శించినట్టు ఈ బృందంవారు వెల్లడించారు.

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను ఓడించిన అభ్యర్థులు. వారి అనుయాయులు ఎన్నికల పోరాటంలో గాయాలు మానకముందే "నిజమైన కాంగ్రెసు వాదులు" మనుగుతో కానరావడంతో భవిష్యత్తులో ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వాన్ని గురించి పలువురు భయాందోళనలను వెలిబుచ్చుతున్నారు.

ఈ బృందం వారు ఆగస్టు 26 27 తేదీలలో ఖమ్మం జిల్లాలోను. సెప్టెంబర్ నాలుగవ తేదీన పశ్చిమగోదావరి లోను, 5 6 తేదీలలో తూర్పుగోదావరి జిల్లాలోను పర్యటించి నివేదికను సమర్పిస్తారు.

అమెరికాతో ఆహార ఒప్పందంలో జాప్యం

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 21— అమెరికా నుంచి 15 లక్షల టన్నుల ఆహారధాన్యాల దిగుమతికి ఒప్పందం చేసుకొనడంలో జరుగుతున్న జాప్యంపట్ల కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు ఆందోళన వెలిబుచ్చారు.

ఈ ఏడాది ఆఖరి మూడు మాసాలలో వినియోగించుకొనడానికి ధాన్యం దిగుమతి చేసుకోవాలని భావించారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన టైల్ తమూడు. నాలుగు వారాలుగా ప్రెసిడెంట్ జాన్సన్ వద్దనే వున్నట్టు భారత ప్రభుత్వానికి వర్తమానం చేరినదని ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు

అమెరికాలో ప్రస్తుతంవున్న ఒప్పందం క్రింద ఆహార ధాన్యం రవాణా అక్టోబర్ మొదటివారంలో పూర్తికాగలదని ఆయన అన్నారు.

మరింతగా ఆహారధాన్యాలు లభించకపోతే ఈ ఏడాది ఆఖరి మూడు మాసాలలో రాష్ట్రాలకు ఆహారధాన్యాలను సరఫరాచేయడం కేంద్రప్రభుత్వానికి సాధ్యపడదని మంత్రి చెప్పారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రజలు పొదుపు పాటించవలసి వుంటుందని ఆయన అన్నారు.

అమెరికాతో ఒప్పందం విషయంలో జాప్యానికి కారణమేమిటని ప్రశ్నించగా "దానికి జాన్సన్ మాత్రమే సమాధానమివ్వగలరు అని ఆయన బదులు చెప్పారు.

ఈ జాప్యానికి రాజకీయ లేమైనా కారణమా? అని ప్రశ్నించగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ క్రింది సమాధానం చెప్పారు.

"అమెరికా ప్రభుత్వం రాజకీయాలను ఆహార సమస్యతో ముడి పెడుతుందని నేను భావించడం లేదు"

అమెరికానుంచి ఆహార ధాన్యాలు లభించని పక్షంలో పోలియో యూనియన్ వంటి ఇతరదేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొంటారా? అని అమెరికా విలేకరి ప్రశ్నించాడు

మదురైలో రైఫిల్ శిక్షణ సందర్భంలో ఆగస్టు 20 వ తేదీన జరిగిన ప్రమాదంలో వారాయణస్వామి అను ఒకకాలేజీ విద్యార్థికి గాయాలు తగిలాయి

పటిష్ఠమైన ఇండియా ఆసియాలో శాంతికి పెట్టనికోట—

టోక్యోలో మురార్జీ ఉద్ఘాటన

టోక్యో ఆగస్టు 21—

చైనా తన జాతీయ అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారంగా యుద్ధవిధానాన్ని అనుసరిస్తున్నదని. ఆసియాలో దాని అటలు సాగకుండా ఉండడానికి భారత దేశం పటిష్ఠంగా ఉండడం అవసరమని భారత ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ అంతర్జాతీయ పలేకరుల క్లబ్ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ. భారతదేశం ఆర్థిక అభివృద్ధి సాధనలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు ఆర్థికంగాను ఇతర విధాలాను భారతదేశం పటిష్ఠంగా ఉండడం ఆసియాలో శాంతికి దోహదకరం అని, చైనా వలె ఇండియా అణ్వాయుధాలు తయారికి దిగబోదని భారతదేశానికి ఆర్థికంగా అది సాధ్యం కాదని. నైతికంగా అంగీకరించదని కూడా ఆయన తెలిపారు.

భారత ఉప ప్రధాని మధ్యజపాన్‌లోని పారిశ్రామిక నగరం హిరోషిమా నుంచి నేటి ఉదయం టోక్యోకు తిరిగి వచ్చారు.

జపాన్ విదేశాంగమంత్రి టోకియోమిత్‌తో మురార్జి నేడు రెండవ సారి సంప్రతింపులను జరుపుతారు.

మంగళవారం శ్రీ మురార్జీ జపాన్‌నుంచి స్వదేశానికి వెడతారు.

భారతదేశం తాను తీసుకొనే అప్పులను నియమం ప్రకారం చెల్లించగలదని. తాను సమీపదానిని సర్దేసినది నిశ్చయించే దానిపై రాజకీ అంగీకరించ బోదని మురార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం తన అలీప్తతకి భిన్నంగా వ్యవహరించబోదని ఎప్పుడూ స్వతంత్రంగానే వ్యవహరిస్తున్నదని శ్రీ దేశాయ్ సూచించారు.

తాను జపాన్‌కు ఎట్టి ఒప్పందాలను చేసుకొనడానికి రాలేదని. ఉభయ దేశాలకు ఆసక్తిదాయకమైన విషయాలపై జపాన్ నాయకులతో సంప్రతించడమని భారత ఉప ప్రధాని అన్నారు. తమ జపాన్ పర్యటన ఉభయ దేశాలమధ్య అవగాహనను పెంపొందించగల దన్నారు.

శ్రీ మురార్జీ జపాన్ కడచిన ప్రపంచ యుద్ధం తర్వాత సాధించిన అభివృద్ధిని ప్రపంచంలోనే జపాన్ గత ప్రపంచ యుద్ధంలో ఓడిపోతుందని భారతీయులు భావించలేదన్నారు.

జపాన్ ఆసియాలో ప్రజాస్వామ్యానికి కొటవంటిదని ఆసియా రాజ్యాలలో సహకార భావాన్ని పెంపొందించడంలో అది ప్రధాన పాత్ర వహించాలని శాంతిఅభివృద్ధులకు తోడ్పడాలని ఆయన అన్నారు.

భారత అభివృద్ధి

భారతదేశ అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయి కాలంలోనే భారతదేశం ఇతర దేశాల ఋణాలమీద ఆధారపడకుండా ఇప్పటి నుంచే పొదుపుచేయగలదని కాని ఆ విధంగా సాధించే అభివృద్ధి చాలకొద్దిగా ఉంటుందని. దానినంతా ఉంచిన అడుపలవే ఇతరదేశాలనుంచి సహాయం పొందే ప్రశ్న ఉత్పన్నమవుతున్నదని తెలిపారు.

సమీపభవిష్యత్తులో భారతదేశం స్వయంపోషం కాగలదని ఆయన అన్నారు.

నాలీనా అయిదు శాతం జాతీయ ఆదాయాన్ని పెంచుకుంటూ భారతదేశం అభివృద్ధిని సాధించగలదని శ్రీ మురార్జీ దేశాయి తెలిపారు. గత ఇరువది సంవత్సరాలలో భారతదేశం సాధించిన అభివృద్ధిని పంక్తిస్తూ వివరించారు. గత రెండు సంవత్సరాలనుంచి భారత దేశం అసాధారణమైన ఇబ్బందులను ఎదుర్కొన్నదని ఆయన అన్నారు.

వరుసగా రెండు సంవత్సరాలు భారతదేశం దుర్భిక్షాన్ని ఎదుర్కొనవలసివచ్చిందని పాకిస్తాన్ చైనాల నుంచి దండయాత్రలను కూడా ఎదుర్కొన్నదని విదేశాలలోని మిత్రుల సహాయంతో ఈ ఇబ్బందులన్నింటిని అధిగమించిందని భారత ఉప ప్రధాని తెలిపారు.

"అదనపు భూమిశిస్తు తీసివేస్తే ప్రతిఘటన తప్పదు"

బందరులో జరిగిన శ్రీ లచ్చన్న సన్మాన సభలో ఆచార్యరంగా హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు. ఆగస్టు 20—

రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఏరూపంలో భూమిశిస్తు విధించినా, దాన్ని ప్రతిఘటించడానికి అవసరమైతే శాంతియుత పోరాటం తప్పదని అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా నేడిక్కడ హెచ్చరించారు

ఈ సందర్భంలో జరుగనున్న ఉద్యమానికి శ్రీ గొట్టు లచ్చన్న నాయకత్వం వహించగలరని శ్రీ రంగా ఉద్ఘాటించారు.

భారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా సన్మానసభకు అధ్యక్షతవహిస్తూ. నేడు దేశంపెక్కు సమస్యలు ఎదుర్కొంటున్నదని వాటినిపరిష్కరించడానికి అనేకఉద్యమాలు చేపట్టవలసిన అవసరం కలదని. వాటికి పర్దారీ లచ్చన్న నాయకత్వం అవసరమని అన్నారు.

అదనపు భూమిశిస్తు తీసివేస్తే శాంతియుత పోరాటం ప్రభుత్వంతో జరపాలని. శ్రీ లచ్చన్న నాయకత్వంలో సత్యాగ్రహాలు అనేకం జరుగనున్నాయని ఆయన పిల్లడించారు. వర్దార్ గొట్టు లచ్చన్నను సన్మానించిన బందరు ప్రజలను. శ్రీ కొండ్రగుంట గణపటీ శ్రీ రంగా అభినందించారు.

వర్దార్ గొట్టు లచ్చన్న 59 వ జన్మదినోత్సవం ఇక్కడి కృష్ణకిశోర్ టాకీసులో అపూర్వరంగా అధ్యక్షతన నేటి ఉదయం ఎది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అతివైభవంగా జరిగినది.

రాజాజీ సందేశం

ప్రజాస్వామ్య పరిరక్షణకు, అభ్యుదయ సిద్ధాంతాల అమలుకు ఆంధ్రరాష్ట్రంలో సుస్థిర స్వాతంత్ర్య పరిరక్షణకు నాయకత్వం వహించవలసిన బాధ్యత వర్దార్ గొట్టు లచ్చన్నపై వున్నదని స్వతంత్ర పార్టీ స్థాపకులు రాజాజీ అభిప్రాయపడ్డారు.

అవ్యవస్థగావున్న శ్రీ వి. రామగోపాలాచారి వలకు హాజరు కాలేనందున వారి ప్రసంగాన్ని చేత్రికార్డులో నివేదించారు. వర్దార్ గొట్టు లచ్చన్న సౌజన్యం. ఉక్కుకంఠ దేశభక్తి. నిస్వార్థ ప్రజాసేవ మూర్తీభవించిన వ్యక్తిఅని శ్రీరాజాజీ పేర్కొన్నారు.

సభా ప్రారంభంలో నినీ గాయనీమణులు కుమారి ఏ మణీల. కుమారి పి. శ్యామల ప్రార్థనాగీతం గానం చేశారు. పూర్ణకుంభంతో శ్రీ లచ్చన్నకు స్వాగతం చెప్పారు. మేళ తాళాలతో వేదికపైకి తీసుకు వచ్చారు. వర్దార్ లచ్చన్న, ఆయన సతీమణి శ్రీమతి యశోదాదేవిగార్లను. ఆచార్య రంగాను పూలమాలలతో ముంచెత్తారు. రాష్ట్ర, జిల్లా స్థానిక సంఘాలు అసంఖ్యాకంగా సన్మాన పత్రములు, మానపత్రాలు బహూకరించారు.

పట్టణమంతా తోరణాలతో, 59 గేటతో అలంకరించారు. 14 జిల్లాలనుంచి ప్రత్యేక వాహనాలపై వేలాదిమంది వచ్చారు.

సన్మాన సంఘం తరపున కన్వీనరు శ్రీ కొండ్రగుంట గణపతి స్వాగతం చెప్పారు. సన్మాన సంఘం అధ్యక్షులు శ్రీ బూరుగడ్డ విరంజనరావు సర్దార్జీకి. కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రకాశరావు ఆచార్య రంగాకు సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ కొజ రామనాథం ప్రసంగం

జనకాంగ్రెసు నాయకుడు శ్రీ కొజ రామనాథంమాట్లాడుతూ అధికారంలో వున్నవారికి ఇట్టి ఉత్సవాలు ఎంతో పైభవంగా జరుగుతాయని. అధికారంలో లేని శ్రీలచ్చన్న జన్మదినోత్సవం ఇంత మనంగాజరగడం ఆయన త్యాగం, నిస్వార్థసేవపట్ల ప్రజలకుగల అభిమానానికి తార్కాణమని ఉద్ఘాటించారు

శ్రీ రత్న సభాపతి ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "జీవన సభలో శ్రీ లచ్చన్న ప్రతిభా కిరణ కొద్ది రోజులలోనే తెలుసుకున్నాను. నేడు ఈ సభలో వారికి ప్రజలలో వున్న అపారమైన అభిమానాన్ని చూడగలిగాను. తొమ్మిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర పరిపాలన వున్నది. అలాంటిది మన రాష్ట్రంలో వచ్చినా, రాకపోయినా, లచ్చన్న లాంటి నాయకులు ప్రతిపక్షంలో వుండడం నాకు ఎంతో ఆనందకరంగా వుంది

ఈ సభలో శ్రీ లచ్చన్నను అభినందిస్తూ శ్రీయుతులు సమువులేటి కోటేశ్వరరావు. వైదేహల్లి సిన్నమనేని లింగయ్యచౌదరి. సిద్ధయ్యమూర్తి. సి

నాటోకూటమినుంచి ఫ్రాన్సు ఉపసంహరణ

1969 లో జరగకపోవచ్చునని పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ కీసింగర్ విశ్వాసం

అయితే, సమైక్య సైనిక తంత్రంలో అది తిరిగి చేరకపోవచ్చునట

వాషింగ్టన్, ఆగస్టు 21 —

1969 నాటికి ఫ్రాన్సు ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలకూటమినుంచి తప్పుకోగలదని తాను విశ్వసించడం లేదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కర్ట్ జార్జికీసింగర్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

అట్లాంటిక్ కూటంలో తమ సభ్యత్వాన్ని కొనసాగించడమూ లేక ఉపసంహరించుకోవడమూ అనే విషయాన్ని నిర్ణయించుకునే గడువు 1969 అని తెలుస్తున్నది.

అయితే ఫ్రాన్సు కూటంలో ఉండుందని భావించినప్పటికి దాని సమైక్య సైనిక ఏర్పాట్లలో అదితిరిగి చేరుతుందని భావించకూడదని జర్మన్ నాయకుడు హెచ్చరించాడు.

ప్రెసిడెంట్ డిగాల్ మనస్సులో ఏముందో తాము చెప్పజాలమని అంటూ తాను అనడంలో జరిగిన సంభాషణలమీద కనీసం 1969 లో అయిన కూటం నుంచి ఉపసంహరించుకోక పోవచ్చునని తాను భావిస్తున్నట్టు పశ్చిమ జర్మనీ ప్రధాన మంత్రి అన్నాడు.

జనరల్ డిగాల్ తమ దేశానికి కొంత స్వేచ్ఛ ఉండాలని కోరుతున్నట్టు కీసింగర్ అన్నాడు ఈ విషయాన్ని అయన ఎన్నోసార్లు స్పష్టంచేశాడు కాబట్టి సమైక్య సైనిక ఏర్పాట్లలో అయన తిరిగి రాగానే అవుతాడని తాను భావించడంలేదని జర్మనీ ఛాన్సలర్ అన్నాడు.

1966 వసంతంలో సమైక్య నాటో సైనిక ఏర్పాట్ల నుంచి ఫ్రాన్సు ఉపసంహరించుకుంది. అయితే కూటమిలోని తమ సభ్యత్వాన్ని మాత్రం అది రద్దుచేసుకోలేదు.

వాయిదాలపై ట్రాన్సిస్టర్ టీవీ



ప్రపంచంలోని అన్ని స్టేషన్లను వినగలిగేది రు 285/- ల నగదుగల ప్రపంచ ప్రఖ్యాత "సింగ్ వర్ హీరాచి" 8 బ్యాండులు నెలవారీగా రు 25/- ల వాయిదా పద్ధతిపై పొందండి.

SWISS TELEVISION Co.,
(AJ—55) P O. Box 1320. Delhi—6.

$5\frac{3}{4}$ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1979

జారీ విలువ : రూ 97 శాతం

1967 సెప్టెంబరు **1** వ తేదీన ఋణ నేకరణ ప్రారంభ మౌతుంది.

మహాగా రూ 10 కోట్ల మొత్తం వసూలు కాగానే నోటీసుతో నిమిత్తం లేకుండానే ఋణ నేకరణను నిలిపివేస్తారు. అయితే ఎట్టి పరిస్థితిలో రూ 1967 సెప్టెంబర్ 9 వ తేదీకు నమోదయ్యే వేళ ముగింపు సమయాన్ని మించి ఋణ నేకరణ జరగదు.

మూత్రవ్యాధి (డయాబిటీస్) రోగులకు మహదవకాశం !

అన్నం - పంచదార లే మాత్రం నిషేధంలేదు

అరమూత్రం, అధికదప్పిక, బలహీనత, గుండె, కిడ్నీ, మూత్రపిండాల స్వాస్థ్యం తప్పుట, చక్కెరలేకపోవుట, దృష్టిదోషము, కాళ్ళ కీళ్ళనొప్పులాదిగా, తలనొప్పి గట్టపంటోగేవృత్తగ్గుట, దివదినము తరోగ్యము క్షీణించుట ఈ వ్యాధియొక్క లక్షణములు ఈ వ్యాధిగ్రస్తులు జాగుచేయుటగాని లేక మందికిత్స పొందకుండిన గాని క్షయ, పక్షవాతం, రాతవు డ్రు క్యాన్సర్, హృద్రోగము ఇవి ది బాధలకు గురికావలసి వస్తోంది భారతదేశంలో ప్రఖ్యాతిపొందిన డయాబిటీస్ స్పెషలిస్టు శ్రీఎస్ ఎం కాద్రీ తక్కువ వ్యాధిమంది బాధపడుతున్నవారికోరకు పై విజయవాడలో ఈ నెల 31 వరకు వు ట్నారు. బహుకొద్ది మోతాదులోనే గుణం కలిగించగల ఈ మందును వారి వంశపారంపర్యంగా రోగులకిస్తూ వ్యాధి నివారణ చేస్తూ వున్నారు ఇటి నవకాశం మరల ఎప్పుడూవాదని గుర్తుంచుకోండి. ఎం. ఎస్ ఫార్మా, మేనేజరు రూం నెం 75 మోటు నేకేర్ గవర్నరుపేట, విజయవాడ-2 ఫోన్: 4532 హైదరాబాదు 23, సంప్రదించుటవేళలు : ఉ॥ 8 నుండి 1 గం. సా. 4 నుండి 7 గం. వరకు.

(పత్రిక ప్రత్యుత్తరములు జరుపబడవు)

తిరుమల తిరుపతి దేవస్థానములు-తిరుపతి

ప్రజలకు ప్రకటన

శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయంలో 19-8-1967 నుండి 23-8-'67 వరకు శ్రీ రోజులు మహాశాంతి సంప్రోక్షణ జరుపుట

తిరుమల తిరుపతి దేవస్థానములవారు శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయం తిరుమలలో శాస్త్రీయ మరియు సాంప్రదాయసిద్ధంగా 19-8 1967 నుండి 23-8-1967 వరకు మహా సంప్రోక్షణ జరిగే ఈ అయిదు రోజుల కాలంలో ప్రత్యేకోత్సవం, కళ్యాణోత్సవం మరియు సహస్ర కళాభిషేకంలాంటి ఉత్సవములు మరియు ఇతర విశేషోత్సవములు జరుపబడవు.

కె. ఉమాపతి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

19-8-1967.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

బస్ బాడీ బిల్డింగు యూనిట్లకు కావలసిన ఈ క్రింద పేర్కొనబడిన మిగతా సరఫరాకు అర్హులైనట్టి ఎరేక్టి అసోసియేషన్లు (జనరల్), ముషీరాబాదు హైదరాబాదు-20 కు 12-9-1967 వ తేదీ 14-30 గంటలకు గాని అంతకుముందు గాని చేరునట్లుగా సీలు కొంపబడ్డ కోటేషన్లు అదే రోజు 15-00 గంటలకు పెండ్లు తెరువబడును. పెండ్లు తెరుచు సమయమున పెండర్లు లేదా వారి ఎజెంటులు హాజరుకావచ్చును.

(1) బ్రేక్ లైనింగ్ (2) గిడ్డెన్ షీట్ (3) ఎలక్ట్రికల్ వైరింగ్ వండర్ (4) సర్వీసింగ్ వర్కుకి హ్యాక్సా మిషను (5) యూనివర్సల్ షియరింగు మిషను (6) స్పాట్ వెల్డింగ్ మిషను (7) పోల్డింగు మిషను (బేతన్ పద్ధతులకు సరిపడినది) (8) వర్క్స్ హాలర్ హ్యాండ్ పంప్ (9) రోటరీ షీరింగ్ (10) బెండింగ్ మిషను (11) అల్లెన్ కట్టర్.

పూరి సరఫరాలకు ఖాళీ పెండరు పారములు పై అయిటం ఒక్కొక్కదానికి రూ. 5/- వరకు రూపాయలు లేదా మరి అర్హతద్వారాగాని చెల్లించి 21-8-1967 నుండి అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (జనరల్), ముషీరాబాదు హైదరాబాదు-20 నుండి పొందవచ్చును.

ముషీరాబాదు.
హైదరాబాదు } జనరల్ మేనేజరు.

పీకింగ్‌లోని రష్యా దౌత్యోద్యోగులకు తీవ్ర గాయాలు

రెడ్‌గార్డ్స్ దుశ్చర్యలపై "ప్రావదా" వివరణ

మాస్కో, ఆగస్టు 12 — రెడ్‌గార్డులు పీకింగ్‌లోని సోవియట్ దౌత్య ప్రముఖులను పెక్కుమందిని "తీవ్రంగా గాయపరచి" నట్లు, రష్యా దౌత్య కార్యాలయాన్ని తగులపెట్టజూచినట్లు తెలిపినట్లు సోవియట్ పత్రికలు పేర్కొన్నవి.

ప్రత్యేకంగా ఎన్నిక చేయబడిన గూండాలు సోవియట్ ఎంబసీ ఆవరణలోకి బోయవారం ఒకసారి, గురువారం ఒక సారి మొత్తం రెండుసార్లు ప్రవేశించినట్లు, సామగ్రిని ధ్వంసం రెండు కార్లను దగ్ధం చేసినట్లు, మూలా దొమ్మలను అతికించినట్లు కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావదా తెలిపింది.

పెక్కుమంది సోవియట్ దౌత్య ప్రతినిధులకు తీవ్రమైన గాయాలు అగిలాయని, మూడవ కార్యదర్శిని తీవ్రంగా కొట్టారని ఆ పత్రిక వివరించింది.

ఇతర దౌత్యోద్యోగులపై కూడా రెడ్‌గార్డులు చేయిచేసుకొన్నట్లు అయితే లోడ్ పీకర్లను పెట్టి ఎంబసీని దగ్ధం చేస్తామని, అధికారులను కొడతామని బెదిరించినట్లు ప్రావదా పేర్కొన్నది.

గురువారం వందమందికి పైగా రెడ్‌గార్డు గూండాలు రాయబార కార్యాలయం ఆవరణలో ప్రవేశించి కుర్చీలు బల్లలు నాశనం చేసి, పత్రాలను దగ్ధం చేసినట్లు నివేదించారు.

చైనా అంతరంగిన వంటకాలు నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే రెడ్‌గార్డులు ఈ విధంగా తాపులకు దిగుతున్నట్లు ప్రావదా వివరించింది.

మంగోలియాలో రష్యా దళాలు: చైనా ఆరోపణ

హాంకాంగ్, ఆగస్టు 21 — సోవియట్ యూనియన్ వేలాది సైనికులను మంగోలియాలో పంపినట్లు చైనా ఆరోపించింది.

మంగోలియాను చైనా వ్యతిరేక సైనిక కేంద్రంగా చేయడానికి ఈ విధంగా రష్యా సైనికులను అక్కడ పంపించిందని చైనా వార్తా సంస్థ వివరించింది.

ఆగ్నేయ ఆసియాలో కామన్‌వెల్త్ సైన్యం

1970 నాటికి బ్రిటన్ ఉపసంహరణదృష్ట్యా మలేసియా ప్రధాని టుంకు ప్రతిపాదన

కౌలాలంపూర్, ఆగస్టు 21 —

1970 మధ్యంతరం నాటికి ఆగ్నేయ ఆసియానుంచి బ్రిటిష్ సేనలు ఉపసంహరించుకుంటున్న దృష్ట్యా వాటిస్థానే కామన్‌వెల్త్‌లోని వివిధ దేశాలకు చెందిన సైనిక బ్రిగేడ్‌ను నెలకొల్పాలని తాను ప్రతిపాదించనున్నట్టు మలేసియా ప్రధాన మంత్రి శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ నేడు పార్లమెంటులో చెప్పారు.

కామన్‌వెల్త్‌లోని సభ్యదేశాలైన న్యూజీలాండ్, ఆస్ట్రేలియా, సింగపూర్ బ్రిటన్, మలేసియా దేశాలకు చెందిన ఒక ఉమ్మడి సైన్యాన్ని నెలకొల్పాలని తాను ప్రతిపాదించాలని మాలిచంపనేపట్టు టుంకూ అబ్దుల్ రహమాన్ తెలియజేశారు.

ఈ దేశాలమీద దాడి జరిగినప్పుడు ఎటువంటి సమస్య ఉత్పన్నం కాలేదని ఆయన అన్నారు.

బ్రిటిషు సైన్యం ఉపసంహరణ జరిగిన అనంతరం కూడా మరమ్మత్తుల కొరకు బ్రిటిషు నౌకలు సింగపూర్‌ను సందర్శించుతాయని తనకు హామీ ఇవ్వబడినట్టు శ్రీ టుంకూ తెలియజేశారు.

ఇక్కడి బ్రిటన్ సైన్యం ఉనికి దౌత్య దుర్నిర్మాణాన్ని అరికట్టగలదని ఆయన అన్నారు.

ఈ ప్రాంతంలో సుస్థిరతలేదని తాము భావిస్తున్నట్టు అందులేక ఈ ప్రాంతాన్ని తాము ఉపేక్షించబోమని లండన్‌లో బ్రిటిషు నాయకులు తమకు చెప్పారని శ్రీ టుంకూ అన్నారు.

మధ్య కామన్ మార్కెట్టు స్థాపించబడాలని సూచించారు.

బ్రిటన్ టీ కౌన్సిల్ పక్షాన విలోవలో టీ ఉత్పత్తిలేసే ప్రధాన సంస్థ అయిన కొలంబో డెవ్లపింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అయినట్టు కె. ఎమ్మెటి ఈ ప్రతిపాదన చేశారు. ప్రత్యామ్నాయంగా వంశం టీని కోటా పద్ధతిపై ఇండియా దిగుమతి చేసుకోడానికి అనుమతి ఉండాలని ఆయన అన్నారు

ఇండియాలో టీ వాడకాన్ని ఎక్కువ చేయడానికి ఇండియా-సింహళాలు ఉమ్మడిగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.

ఇండియా - సింహళాలమధ్య కామన్ మార్కెట్టు

శ్రీయాకు పరిశ్రమతో సంబంధమున్న ఒక ప్రముఖ బ్రిటిష్ వాణిజ్యవేత్త ఈ పరిశ్రమకు సంబంధించి ఇండియా సింహళాల మధ్య కామన్ మార్కెట్టు స్థాపించాలని సూచించారు.

జాన్సన్ సూచనకు టిటో తిరస్కృతి

బెల్‌గ్రేడ్, ఆగస్టు 21 — అక్రమిత ప్రాంతంనుంచి ఇజ్రాయెల్ విత్రమంగా ఉన్న సంహరించు కొనాలన్న అరబ్ రాజ్యాల వాదనతో టిటో ఏకీభవించాడు.

ప్రెసిడెంట్ నాసర్, ప్రెసిడెంట్ అరిఫ్, అటాసీలతో చర్చలు జరిపిన యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటోవారి అభిప్రాయాలను త్వరలోనే వాషింగ్టన్ మాస్కోలకు తెలియజేయగలడని అనుకొంటున్నారు.

ప్రతిపక్షాల ఎం. పి.ల టెలిఫోన్ సంభాషణలు

ఎక్స్చేంజీలవద్ద రహస్యంగా వింటున్నట్టు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21 — కాంగ్రెసేతర పార్లమెంటు సభ్యుల టెలిఫోన్ సంభాషణలను, టెలిఫోన్ ఎక్స్చేంజీలలో రహస్యంగా వింటున్నట్టు శ్రీ భూపేష్‌గుప్తా చేసిన ఆరోపణను పార్లమెంటరీ వ్యవహారాల వైస్ మంత్రి శ్రీ కె. సుబ్బార్ మొన్న రాజ్యసభలో ఖండించారు.

యాంత్రికమైన లోపాల వల్ల సంభాషణ జరుగుతుండగా మధ్యలో కొన్ని శబ్దాలు రావడం సహజమేనని, అంతమాత్రనవాటిని గురించి అపార్థం చేసుకొనరాదని మంత్రి స్పష్టంచేశారు.

కొంతకాలం క్రితం పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, ఒక కేంద్రమంత్రితో టెలిఫోన్‌లో జరిపిన సంభాషణలను రహస్యంగా వినడం జరిగిన విషయాన్ని శ్రీ భూపేష్‌గుప్తా ఆరోపించారు.

ఎగువసభ రద్దుకు బీహార్ మంత్రివర్గం అంగీకారం

పాట్నా, ఆగస్టు 21 — రాష్ట్ర శాసన మండలిని రద్దుచేయడానికి బీహార్ మంత్రి వర్గం మూకుమ్మడిగా అంగీకరించినట్టు మొన్న ఇక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

ఎగువ సభను రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసుచేస్తూ ఒక తీర్మానాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టడానికి మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్ర మంత్రివర్గంలో ముగ్గురు ఎగువ సభకు చెందినవారు.

ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థను రద్దు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలించడానికి కూడా మంత్రివర్గం అంగీకరించింది.

మధ్యప్రదేశ్ శాసనమండలి

మధ్య ప్రదేశ్ శాసనమండలి ఏర్పాటుకు లోగడ ఇచ్చిన అనుమతిని రాష్ట్రపతి ఉపసంహరించుకొన్నట్టు న్యూఢిల్లీలో అధికార రీత్యా తెలియవచ్చింది.

మద్రాసురాష్ట్రంలో శాంతి, భద్రతల క్షీణస్థితి

ప్రభుత్వపక్షం ఒత్తిడినిబట్టి అధికారులు వ్యవహరిస్తున్నట్టు సుబ్రహ్మణ్యం ఆరోపణ

వెల్లూరు ఆగస్టు 21 —

అధికారపక్షం అనుయాయుల ఒత్తిడి మేరకు అధికారులు వ్యవహరిస్తున్నారని మద్రాసు రాష్ట్రంలో ఏడు జిల్లాలలో పర్యటించిన తర్వాత తనకు అభిప్రాయం ఏర్పడిందని మాజీ కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం శనివారంనాడు ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

తాను ఈ జిల్లాలలో కాంగ్రెసు వాడులను కలుసుకొన్నానని అధికార పక్షానికి చెందిన వారి అనుయాయుల మాటపిల మేరకు అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ కాంగ్రెసు వాడులు తనకు చెప్పినట్టు ఆయన వెల్లడించారు.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రభుత్వంమారవలసివున్నదని, అధికారులు తమ సత్యాన్ని మనసులోవుంచుకొని పార్టీ రాజకీయాల వలనకలుగుకు తలఒగ్గకుండా పనిచేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

రాష్ట్రంలో ఇదివరకు వున్న ప్రభుత్వం పాటించిన విధానాలను పునరుద్ఘాటిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం, తమ విధాన వలాను ప్రస్తుత ప్రభుత్వం పండిస్తున్నదని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం ఇంతవరకు అధికారంలో వున్న ఒక పర్యవసానం కూడా పెట్టలేకపోగా, పెక్కింటివి మూసివేస్తున్నదని ఆయన అన్నారు.

శాంతి భద్రతల పరిస్థితికూడా సంతోషదాయకంగా లేదని, ప్రాణానికిగాని, ఆస్తికి గాని రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు.

శివసేన చర్యలపట్ల చవాన్ నిరసన

బెంగుళూరు ఆగస్టు 21 — బొంబాయిలో శివసేనవల్ల దక్షిణాదివారికి కలిగిన ముప్పుగురించి తాను కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు వివరించినట్టు మైసూరు ఇక్కడ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప విలేకరులకు చెప్పారు.

శివసేన కార్యకలాపాలు తనకు ఏమాత్రం హర్షదాయకమైనవి కావని శ్రీ చవాన్ తనకు చెప్పినట్టు శ్రీ నిజలింగప్ప తెలిపారు.

ఈ విషయాన్ని గురించి తాను త్వరలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తో చర్చించగలనని కూడా కేంద్ర హోం మంత్రి తనకు హామీ ఇచ్చినట్టు మైసూరు ముఖ్యమంత్రి ఎత్తిచెప్పారు.

శివసేన చర్యలు పరిశీలనకు అతివాద కమ్యూనిస్టు ఎం. పి. ని పంపడానికి నిర్ణయం

మదురై, ఆగస్టు 21 — తమిళనాడులో వి విదేశాల కోలేవాడి నాంతం పరిస్థితి పరిశీలించుటకై అతివాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఉమానాథ్ అనే ఎం.పి.ని పంపగలదని ఈ నెల 15నుంచి ఆ ప్రదేశంలో నివసించే వారి మధ్య శివసేన మధ్య సంఘర్షణలు జరుగుతున్నాయని, మద్రాసు ముఖ్యమంత్రి అన్నాడు కూడా డి.ఎం.కె. ఎం. పి. ఒకర్ని అక్కడ పరిస్థితిని విచారించుటకై పంపనున్నారని శ్రీ ఏ. రామమూర్తి (ఎం. పి) తెలిపాడు.

డి. ఎం. కె. కు ఆదరణ పాత్రమైన ఆచారం

మద్రాసులో పోలీస్ రైటర్ల పద్ధతి పునరుద్ధరణ

మద్రాసు, ఆగస్టు 21 — రాజకీయ నాయకులు ఎవరంగించే సభలకు పోలీసు షార్ట్‌హ్యాండ్ రైటర్లను పంపే పద్ధతిని మద్రాసు ప్రభుత్వం పునరుద్ధరించింది.

డి. ఎం. కె అధికారంలోకి రాగానే ఈ ఆచారం రద్దు అయింది.

కాంగ్రెసు లేక్క, రైటు కమ్యూనిస్టు తమిళనాడు అయిలర్సి పార్టీల నాయకులు పాల్గొనే సభలకు వెళ్ళి రిపోర్టులు పంపవలసిందిగా పోలీసు షార్ట్‌హ్యాండ్ రైటర్లను ఆదేశించినట్టు తెలుస్తున్నది.

ప్రధానితో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 21 — మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద్ నారాయణ్ సింగ్ మొన్న శుక్రవారం ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో 45 నిమిషాలపాటు సమావేశం జరిపారు

శ్రీ సింగ్ కిందటి నెలలో తన మంత్రివర్గం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ రాష్ట్రం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితుల గురించి ప్రధానితో చర్చించినట్టు తెలుస్తున్నది.

పియత్నాంలో యుద్ధ విస్తరణను అరికట్టడానికి ప్రయత్నాలు

జాన్సన్‌కు వ్యతిరేకంగా అమెరికా కాంగ్రెసులో ఉద్యమం బలపడుతున్నదని ఫుల్‌బ్రైట్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 21 —

అమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జాన్సన్ ప్రస్తుతం అనుసరిస్తున్న వియత్నాం విధానాన్ని మార్చించడానికి, సంప్రతింపుల ద్వారా శాంతిని సాధించడానికి అమెరికా కాంగ్రెస్‌లో పెద్ద ఉద్యమం ప్రారంభమైనదని సెనెటర్ విలియం ఫుల్‌బ్రైట్ ప్రకటించారు.

వియత్నాంలో ప్రస్తుత అమెరికా విధానాన్ని వ్యతిరేకిస్తున్న ఫుల్‌బ్రైట్ ఒక ఒక ప్రకటన చేస్తూ, నాలు సంవత్సరాల క్రితం అమెరికాకాంగ్రెసు వియత్నాంలో యుద్ధాన్ని ప్రారంభించడానికి అధ్యక్షుడికి అధికారమిచ్చిందని ఇప్పుడు కాంగ్రెసు తన మోదాన్ని రద్దుచేయాలన్న ఉద్యమానికి తాను నాయకత్వం వహించబోవడం లేదని తెలిపారు.

అమెరికా కాంగ్రెసు ఆ విధంగా చేస్తే యుద్ధవిషయంలో నామకావాస్తే రాజకీయంగా దెబ్బ తీసినట్టు అవుతుందని ఫుల్‌బ్రైట్ అన్నారు

అమెరికా విమానాల దాడులు

సైగాన్, ఆగస్టు 21 — నిన్న ఉత్తర వియత్నాంపై పలుమార్లు అమెరికా విమానాలు దాడులు చేశాయి. రెండు వియత్నాం ఎల్లలకు సమీపంలో పై వైపుకత్యాలను అధ్వంసం చేశాయి. 29 క్షిపణులను కూలగొట్టామని అమెరికా సైనిక ప్రతినిధి తెలిపాడు. ఉత్తర వియత్నాంలోని దక్షిణ ప్రాంతాలపై ఈ దాడులు కేంద్రీకృతమైనాయి.

వివిధ అగ్నేయంగా మూడు కిలోమీటర్ల దూరంలోగల రెండు మేగుపా గిడ్డంగి ప్రాంతంపై అమెరికా విమానాలు దాడులు చేశాయి

డాంగ్‌హోయినుంచి నేడు, ఎడి కిలోమీటర్ల దూరంలో నాయుడ కనబడుపై అమెరికా విమానాలు దాడులు చేశాయి. నాలుగ్ ఎల్లకాలికి 77 కిలోమీటర్ల దూరంలో కల 40 అడుగుల బ్రిడ్జి ఈ విమానాల దాడులవల్ల ధ్వంసమైంది

హనోయికి దక్షిణంగా 40 కిలోమీటర్ల దూరంలో రైల్వే కేంద్రంపై అమెరికా విమానాలు దాడి చేశాయి.

దక్షిణ వియత్నాంలోని క్వాంగ్‌నామ్ రాష్ట్రంలో వియత్‌కాంగ్ సైనిక స్థావరాలపై అమెరికా విమానాలు బాంబులు వేశాయి. వియత్‌కాంగ్‌లు ఒక అమెరికన్ హెలికాప్టర్‌ను కూల్చివేశారు. ఈ హెలికాప్టర్‌లోని సిబ్బంది పలువురు తప్పిపోయారు.

తుపాంటో యుద్ధనౌక ఉత్తర వియత్నాం స్థావరాలపై దాడిచేసి అయిదు తవనాలను ధ్వంసం చేసింది, మరొక అమెరికా నౌక కాంగ్‌ఎన్‌గై రాష్ట్రంలోని వియత్నాం స్థావరాలపై కొన్నిసార్లు అపాంబొని గారోకొండల జిల్లాలోని మహేంద్ర గంజ్ గ్రామంలో ప్రవేశించి మొన్న ఒక భారత జాతీయుణ్ణి అపహరించుకొని వెళ్ళారు. పరిహారమును దాటి మహేంద్రగంజ్‌లోకి దాదాపు నలభై మంది పాయుడ పాకిస్తానీలు ప్రవేశించి స్థానిక ప్రజలను భయపెట్టి భారత పరిహారం రక్షణ దళంవారు వచ్చేలోగా ఒకనిని అపహరించుకొని వెళ్ళారు.

పాకిస్తానీల మరొకబృందం కొన్ని పశువులను అపహరించుకొని వెళ్ళింది.

దక్షిణ వియత్నాం ప్రభుత్వ ఉత్తర్వు

సైగాన్, ఆగస్టు 21 — సెప్టెంబరు మూడున జరిగే దక్షిణ వియత్నాం అధ్యక్ష ఎన్నికలలో పై వికలు, ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ఒకతరువకన్న ఎక్కువ మార్లు ఓటు చేయరాదని దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఆదేశించింది.

సైనికులకు రెండు ఎలక్టోరల్ కార్డులు సాధ్యపడ్డారట అధ్యక్ష స్థానానికి పోటీచేస్తున్న ప్రస్తుత అధ్యక్షుడు ఎన్‌గుయెన్ వాన్ థియు జీవితమంతా ద్రోహంతోనే గడపిందని, అయన కాళ్ళత విద్రోహులని హనోయ్ విమర్శించింది.

థియు అమెరికా సామ్రాజ్యవాదుల ఏజెంటులని, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ అయనను బలపరుస్తున్నారని ఉత్తర వియత్నాం పత్రిక ఒకటి ఆరోపించింది. జనరల్ థియుకాక దక్షిణ వియత్నాం ప్రధాని విన్ గుయేన్ కావ్‌కి కూడా అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్నారు.

ఒంటె పాలతో మద్యం తయారీ

రష్యాలో కొత్త ప్రయోగం

మ్యూరిత్సి, ఆగస్టు 21 — ఉత్తర కాకేసస్‌లోని పెక్కు పాడిపశువుల కేంద్రాలు ఒంటె పాలతో "వోడ్కా" అను కొత్త రకం మద్యాన్ని త్వరలో తయారుచేయనున్నట్టు సోవియట్ వార్తా సంస్థ "టాస్" వెల్లడించింది.

ఈ అవసరాల నిమిత్తం ఒంటెల సంఖ్యనుపెంచడానికి పెక్కు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు అవుతున్నాయి. వాటి నుంచి ఒంటెపాలు తన్ని కూడా సరఫరా అవుతాయి.

కువైట్ సహకారంతో ఎరువుల ఫ్యాక్టరి స్థాపించే ప్రతిపాదన

శ్రీ ముఖర్జీకి దానితో ఎట్టి సంబంధంలేదని శ్రీ రఘురామయ్య స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21 — కువైట్ కెమికల్స్ పెట్రోకెమికల్స్ కంపెనీ సహకారంతో ఒక ఎరువుల ఫ్యాక్టరి నెలకొల్పడానికి దరమ్‌సీ మూర్తి కెమికల్ కంపెనీ సమర్పించిన ప్రతిపాదనతో ఇండియా పెట్రోకెమికల్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ బి. సి. ముఖర్జీకి ఎటువంటిదీ సంబంధం లేదని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె రమణరావయ్య మొన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ ప్రతిపాదనలో శ్రీ మూర్తికి ఏమైన సంబంధమున్నదా అన్న విషయమై వివరణ జరిపించగలనని జూలై 31వ తేదీన శ్రీ రమణరావయ్య హామీనిచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

గారో జిల్లాలో పాకిస్తానీల దుశ్చర్యలు

షిల్లాంగ్, ఆగస్టు 21 — తూర్పు పాకిస్తానీల పాయుడ జట్టు అపాంబొని గారో కొండల జిల్లాలోని మహేంద్ర గంజ్ గ్రామంలో ప్రవేశించి మొన్న ఒక భారత జాతీయుణ్ణి అపహరించుకొని వెళ్ళారు. పరిహారమును దాటి మహేంద్రగంజ్‌లోకి దాదాపు నలభై మంది పాయుడ పాకిస్తానీలు ప్రవేశించి స్థానిక ప్రజలను భయపెట్టి భారత పరిహారం రక్షణ దళంవారు వచ్చేలోగా ఒకనిని అపహరించుకొని వెళ్ళారు.

పాకిస్తానీల మరొకబృందం కొన్ని పశువులను అపహరించుకొని వెళ్ళింది.

కీన్యా, సింహళం కార్యాలయాలముందు రెడ్‌గార్డ్స్ నిరసన ప్రదర్శనలు

పీకింగ్ నుంచి బర్మా దౌత్య సిబ్బంది తరలింపు

పీకింగ్ ఆగస్టు 21 —

పీకింగ్‌లోని కీన్యా సింహళం రాయబార కార్యాలయాల ముందు చైనా రెడ్‌గార్డ్స్ నిన్న నిరసన ప్రదర్శనలు జరిపినట్టు సోవియట్ వార్తాసంస్థ టాస్ తెలియజేసింది. రెడ్‌గార్డ్స్, విప్లవ తిరుగుబాటు దారుల దాడికి గురిఅయినరాయబార కార్యాలయాలలో ఇది 13 వ దని టాస్ ప్రకటించింది.

స్థానిక సింహళం రాయబార కార్యాలయం ముందు వందలమంది చైనీయులు మావోసే టుంగ్ నినాదాల మధ్య కొన్ని భాగాలను ఎత్తి తమ ప్రదర్శనలు జరిపారు.

అయోవ్నిస్ అనే వార్తమంచి కొలంబోలో దిగుమతి చేసిన మావో చిత్రపటాలను, రచనలను ధ్వంసం చేసినందుకు నిరసనగా ఈ ప్రదర్శన జరిగినట్టు తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ సింహళ ప్రభుత్వానికి అందజేసిన చైనా నిరసన పత్రాన్ని నవ చైనా వార్తాసంస్థ ఈ సందర్భంలో ఉటంకించింది.

ఇది ఇలా వుండగా జెహోలో జరిగిన చైనా వార్తల వ్యవహారంపైన తీసుకు నిరసనగా పీకింగ్‌లోని ఇటలీ రాయబార కార్యాలయం గోడలపైనుండా ఇటలీ, చైనా, ఇంగ్లీషు భాషలలో నిరసనగా నినాదాలను వ్రాశారు.

బర్మా కార్యాలయ సిబ్బంది కుటుంబాల తరలింపు

లోక్యో, ఆగస్టు 21 — పీకింగ్‌లోని తమ రాయబార కార్యాలయ సిబ్బందికి చెందిన కుటుంబాల సభ్యులను తరలించడం బర్మా ప్రభుత్వం మొన్న ప్రారంభించినట్టు చైనా రాజధాని నుంచి అందుతున్న ఒకానొక వార్తలనుబట్టి తెలుస్తున్నది.

బర్మీయులు పీకింగ్ విమానాశ్రయం నుంచి అయిదురోజులక్రితం విమానాశ్రయం ప్రశాంతంగా ఉందని. రెడ్‌గార్డు ఎర్ర ఉద్రిక్త దృశ్యాలు తలపడలేదని తెలుస్తున్నది.

బర్మా ప్రభుత్వానికి నిరసన

బర్మాలోని చైనీయులకు పీకింగ్ నగరంలో చైనీయులు మావోసే టుంగ్ నినాదాల మధ్య కొన్ని భాగాలను ఎత్తి తమ ప్రదర్శనలు జరిపారు.

అయోవ్నిస్ అనే వార్తమంచి కొలంబోలో దిగుమతి చేసిన మావో చిత్రపటాలను, రచనలను ధ్వంసం చేసినందుకు నిరసనగా ఈ ప్రదర్శన జరిగినట్టు తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ సింహళ ప్రభుత్వానికి అందజేసిన చైనా నిరసన పత్రాన్ని నవ చైనా వార్తాసంస్థ

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న సిటీబస్సు

బందురులో సంఘటన

(ఆంధ్రజ్యోతి విలేకరి)

బందరు, ఆగస్టు 21 — చిలకలపూడి ప్రాంతంలో ఒక సిటీబస్సు ఒక విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. ఈ సంఘటన 11వ తేదీన జరిగింది.

బస్సులో వున్న ప్రయాణీకులందరూ గాయాలు తగులకుండా బయటికి బయట పడ్డారు.

బస్సు తాకిడికి విద్యుత్ స్తంభం కూలి పోయింది. విద్యుత్ తీగెలు నేలమీద చెల్లా చెదురుగా పడిపోయాయి.

బస్సు ముందిటిభాగం బాగా దెబ్బతిన్నది.

ఈ సంఘటన గురించి పోలీసులకు తెలుపకుండా బస్సును తీసుకుపోయారు. అటుతర్వాత పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వి. ఎన్. రెడ్డి ఆచూకీతో ఒక స్థానిక షెడ్‌లో బస్సును కనుగొన్నారు. డ్రైవరుపై "రాష్ డ్రయివింగ్" కేసు పెట్టారు

మెడికల్ అసోసియేషన్ సభ

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృష్ణాజిల్లా బ్రాంచి సర్వసభ్య సమావేశం నిన్న తేదీన "గిరి హోం"లో జరిగింది. కర్నూలులో లేడీ డాక్టరు ఎల్లా పోలీసులు ప్రదర్శించిన అసుహ్యతమైన ప్రవర్తనను నిరసిస్తూ సమావేశం తీర్మానం చేసింది. ఈ సంఘటనకు బాధ్యులయిన పోలీసు అధికారులపై వెంటనే చర్య గైకొనవలసిందిగా ప్రభుత్వానికి సమావేశం విజ్ఞప్తి చేసింది.

1966 ఎప్రిల్ తర్వాత ఇండియా నుంచి కొబ్బరిపీచు వస్తువుల ఎగుమతులు తగ్గిపోయి నట్టు కాయిర్ బోర్డు వివేదికలో పేర్కొనబడింది.



విజయవాడ, మాంటిస్సోరి హైస్కూలులో స్వాతంత్ర్యోత్సవంనాడు విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

రాష్ట్రంలో వడవడలలో స్వాతంత్ర్య దినోత్సవం

విజయవాడ ఆగస్టు 21 — విజయవాడ లబ్బీపేట అర్. ఎం. ప్రాథమిక పాఠశాల, నాలుగవ, తొమ్మిదవ వార్డుల కాంగ్రెసు, వాణీ నికేతన్ తదితరాలు ఘనంగా యువజన సేవా సమితి లోకూడా స్వాతంత్ర్య దినోత్సవం పలుచోట్ల జరిగాయి. ప్రముఖులు ఉపన్యసించారు. ఈ సందర్భంగా పెక్కు కార్యక్రమాలను నిర్వహించారు

ఘంటసాలవారిపాలెం

ఘంటసాలవారిపాలెం ఆగస్టు 21 — ఎలిమెంటరీ పాఠశాలలో శ్రీ కుదురుపల్లి సోమశేఖరరావు అధ్యక్షతన సర్పంచ్ శ్రీ తుమ్మల వెంకటరత్నం పతాకావిష్కరణ కావించారు శ్రీ ఎమూరి దామోదరరావు బాల బాలికలకు అసుకు డాలు ఇచ్చారు. శ్రీ దోనేపూడి వెంకయ్య బాల బాలికలకు పలకలు, బలపాలు పంచారు.

పెదపాలెం

పెదపాలెం, ఆగస్టు 21 — పంచాయతీ సమితి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సర్పంచ్ శ్రీ పాటిబండ్ల శివరామకృష్ణయ్య జెండా ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కొలకలూరి రావు, ఎ ఎల్ దిబ్బల శ్రీ ఎం. నిరంజనరావు కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించారు. బాల బాలికలకు మిఠాయిలు పంచారు.

జాండపేట

జాండ్రపేట, ఆగస్టు 21 — శిష్ట వీరస్వామి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం పై భవంగా జరిగినది. విద్యార్థులందరు ప్రమాణస్వీకారం చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరకత చెంచయ్య పతాకావిష్కరణ చేశారు. గ్రామంలో ఊరేగింపు జరిగినది సభలో శ్రీ వి. జి. కృష్ణ ఉపన్యసించారు, మిఠాయిలు పంచారు.

తాడికొండ

తాడికొండ, ఆగస్టు 21 — శ్రీ వెల్లంకి వెంకటనర్సయ్య హైస్కూలు అనుబంధ సంస్థ శ్రీ మల్లెల వెంకటనర్సయ్య ప్రాథమిక పాఠశాలలో ఉదయం శ్రీ గోగినేని కనకయ్య అధ్యక్షతన శ్రీమతి అడ్డుమిల్లి యశోదమ్మ జండాను విగురవేశారు నాలుగు రోజులు సాంఘిక సాంస్కృతిక పేర్ల శంకరరావు చక్కని తుకారం, సూదా గోపేశ్వరరావు సభను జయప్రదమొనర్చడానికి కృషి చేశారు

ప్రభుత్వ ట్రయినింగు పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలందు, ఇంకా పద్ధ ఆఫీసులందు, ఎల్ ఐ సి స్కూలు ఆఫీసులందు, పోలీసు స్టేషన్ వద్ద జెండాలను ఎగురవేశారు.

పేములవాడ తదితర కడప, గుంటూరు అగ్రహారం దెందులూరు చీరాల, రామపురం, చంతకాని పిడ్డాపురం చిలకల్లి తిమ్మాపురం దుగ్గిరాల పూడి కొరుకొండ శ్రీరంగపట్నం సరిపావు లంకపాలెం, కోటికేశవరం, తంటికొండ పవిగడ్డి తాడేపల్లి పరదమ్యవాలెం సాధర కోట తదితరచోట్ల కూడా 20వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి

గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్తు కార్యాలయ భవనంలో కవి సమ్మేళనం జరిగింది. జిల్లా జడ్జి శ్రీ మధుసూదనరావు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ ప్రభాకార్యులు జి జానకి, పి సుబ్రహ్మణ్యశాస్త్రి కె సత్యనారాయణ చౌదరి కోండవీటి వెంకటకవి. దాసిలాల సోమయాజులు, పి. వి. హనుమంతరావు, అనురేంద్ర, ఎమ్, ఉపేంద్రశర్మ, ఎ. వి. ఎల్, చలపతిరావు, ఎ వెంకటేశ్వరశర్మ పి. ఎ. ప్రసాద్, ప్రసాదనాయకులపతిరావు స్వీయకవితాగానం చేశారు.

ఇక్కడి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సాంస్కృతిక సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవం జరిపాయి.

పెరేడ్ గ్రౌండ్సులో సైనిక వందనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం స్వీకరించారు. ఆ సందర్భంగా జరిగిన హైస్కూలువారి యువ ప్రదర్శనా క్రమశిక్షణతో మెలిగి దేశాన్ని సువర్ణం చేయడానికి కష్టపడి పనిచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోటరీ క్లబ్బులో ప్రాథమిక పాఠశాల పిల్లలకు అటల పోటీలను నిర్వహించారు.

నిజామాబాద్

నిజామాబాదులో స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రభాతభేరీలతో ప్రారంభిస్తారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన, ఇళ్ళపైన జాతీయ పతాకాలు ఎగురవేయబడినవి. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో సాయుధ రిజర్వు బలగం వారు హోం గార్డులు సమర్పించిన సైనిక వందనాన్ని జిల్లాకలెక్టరు శ్రీ టి ఎల్. శంకర్ స్వీకరించారు.

నిజామాబాద్ పురమందిరంలో జాతీయ సమైక్యతపై విసమ్మేళనం జరిగింది జిల్లా పౌర సంబంధాల శాఖ ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసింది.

ఇంతేకాక కాలేజి విద్యార్థులకు "ప్రణాళికలు సాధించిన విజయాలు" పై వ్యాసరచన పోటీలు. హైస్కూలు విద్యార్థులకు "జాతీయ సమైక్యత" అన్ని అంశంపై వక్తృత్వ పోటీలను జిల్లా పౌరసంబంధాల శాఖ నిర్వహించింది.

కడప

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇక్కడ ఒక కవి సమ్మేళనంను జిల్లా పౌర సంబంధాలశాఖ నిర్వహించింది సమ్మేళనానికి జిల్లాకలెక్టరు శ్రీ ఆర్. ఎమ్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

మహాకవి గడియారం వేంకటశేషశాస్త్రి, రామన్ దండశేఖరశర్మ, అవధాని శ్రీ సి. వి. సుబ్బన్న, నరసింహం గంటి కృష్ణవేణమ్మ, కరాజహంస పాలం వెంకట సుబ్బయ్య, కవి సుధాకర రాజన్న, పండిత నాగనార్య, శ్రీ నరసింహారెడ్డి శ్రీ గోపాల కృష్ణయ్య, శ్రీ కె. వి అవధాని, శ్రీ ఎస్. ఎన్ రామస్వామి ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

దుబ్బాక

స్వాతంత్ర్య దినోత్సవాన్ని దుబ్బాక పంచాయతీ సమితి అతివైభవంగా జరిపింది అన్ని గ్రామాలలోను ప్రభాత ఫేరీలు జరిగాయి.

మధ్యాహ్నం క్రీడలపోటీలు నిర్వహించబడినవి. రాత్రి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడినది.

దుబ్బాకలో ఉదయం ప్రభాత ఫేరీ జరిగింది జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు జాతీయ పతాకాలతో ఊరేగారు. అన్ని భవనాలపైన జాతీయ పతాకాలు ఎగురవేయబడినవి.

సింగరేణి కాలరీస్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సేడియం గ్రౌండ్సులో పెద్ద బహిరంగసభ జరిగింది. సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎల్. కార్యాండే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కార్మిక సెంట్రల్ గైర్ సమర్పించిన గౌరవవందనాన్ని శ్రీ కార్యాండే స్వీకరించారు.

సికింద్రాబాద్: దక్షిణమధ్య రైల్వే

సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 15 వ తేదీన సాయంత్రం ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమానికి అనేక మంది ఆఫీసర్లు, ఉద్యోగులు వారి కుటుంబాలవారు అధిక సంఖ్యలో హాజరయినారు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్ టి. సహాయ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. సికింద్రాబాద్ డివిజన్ శ్రీ ఎ ఎల్ దిబ్బల ఆఫీసర్ ఎమ్. ఎమ్ పరూఖి వందన సమర్పణం చేశారు

నాగార్జునసాగర్

నరసరావుపేట ఆగస్టు 20 — నరసరావుపేట లింగంగుంటలం కాంప్లెక్సులోని నాగార్జునసాగర్ రిక్రియేషన్ క్లబ్ ఈ నెల 15 న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నది. క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ వి రామరాజు సూపరింటెండింగ్ ఇంజనీరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నర్సరావుపేట పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ బి సుబ్బారావు, నాగార్జునసాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ శేషయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె వి వి ఎరి సుబ్బారావు, ఆర్. సత్యనారాయణమూర్తి క్లబ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలలకు మిఠాయి పంచిపెట్టారు.

శ్రీ వి వి. సీతారామయ్య వ్రాసిన జనవీ జన్మభూమి నాటికను ప్రదర్శించారు. శ్రీ సుబ్బారావు వ్రాసిన వారవలలు అనే మరొక నాటిక ఎల్ ఐ సి క్లబ్‌వారు ప్రదర్శించారు. అటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి ఎ సుబ్బారావు బహుమతులు పంచారు.

హిల్ కాలనీలో కొత్త సబ్‌పోస్టాఫీసు

హైదరాబాద్, ఆగస్టు 21 — నాగార్జునసాగర్ హిల్ కాలనీలో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వి. కె లోకనాథం బుధవారంనాడు ఒక కొత్తపోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మహబూబ్‌నగర్ డివిజన్ పోస్టాఫీసుల సూపరింటెండెంట్ శ్రీ ఎ పి. కపూర్ ప్రసంగించారు.

రాజమండ్రి వచ్చే పుష్కరయాత్రికులు

మనిషికి కిలో ధాన్యం, కిలో చక్కెర చొప్పున తెచ్చుకోవడానికి అనుమతి

కాకినాడ, ఆగస్టు 21 — గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమండ్రి వచ్చే యాత్రికులందరూ మనిషికి ఒక్కొక్కటికి ఆంధ్రప్రదేశ్ నిత్యావసర ఉత్పత్తి (1966) క్రింద ఒక కిలో ధాన్యాన్ని తదితర అవసర వస్తువులను ఈ జిల్లాకు బయటి ప్రాంతాల నుంచి చక్కెర తదితరాలు ఉత్పత్తి (1966 క్రింద ఒక కిలో చక్కెరను బయటి రాష్ట్రాలనుంచి తెచ్చుకోవచ్చును.

ప్రభుత్వం గ్రాంట్లలో పది శాతం కోత విధానం

టీచర్ల నిరుద్యోగానికి కారణం కాగలదని గుంటూరు సదస్సు విమర్శ

సిబ్బంది జీతాల తగ్గింపుపట్ల ఆందోళన

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, ఆగస్టు 21 —

ఎయిడెడ్ సెకండరీ, ఓరియంటల్ పాఠశాలలకు ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లలో పది శాతం కోత విధించవద్దని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ విన్న ఇక్కడ జరిగిన ఉపాధ్యాయ సదస్సు తీర్మానించినది.

క్రిస్టియన్ హిందూకాలేజి మల్టీపర్పస్ స్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ టీచర్ యూనియన్ అధ్యర్యాన జరిగిన ఈ ఆంధ్రప్రదేశ్ ప్రథమవేళ. ఎయిడెడ్ ఉపాధ్యాయ సదస్సుకు శ్రీ ఎం. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని, శ్రీ ఎం రామకృష్ణ ఎపి టి. యు పతాకాన్ని ఆవిష్కరించారు శ్రీ ఆర్ హనుమన్నాథ్ ప్రార్థన పిమ్మట శ్రీ ఎస్. రాజగోపాలాచార్య స్వాగతం చెప్పారు.

స్థానిక బి ఇడ్ కాలేజి పిన్సిపాల్ జి ఎల్. జెన్సీ సదస్సును ప్రారంభిస్తూ ప్రభుత్వం తలపెట్టిన పది శాతం కోతవల్ల విద్యా సౌధం పరిపోవడమే కాక ఉపాధ్యాయులకు తీరని నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ఏటి గిడ్డి కార్యదర్శి శ్రీ ఎన్ వి సుందరరావు ప్రతిపాదించిన ఏడు తీర్మానాలను ప్రభుత్వానికి సమర్పించాలని ఈ సదస్సు ఏకగ్రీవంగా నిర్ణయించారు

ప్రయివేట్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల వివిధ సమస్యల గురించి రాష్ట్ర టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి, ఎం ఎల్. సి విహెచ్ లక్ష్మయ్య ఎం ఎల్. సి పత్తూరు జిల్లా గిలు అధ్యక్షులు శ్రీ నారాయణరావు, కడియులు ఎ తనకం ఎం సరిసింహాచారి, శర్మ, ఎం. వి రఘు వాచార్యులు, పాండురంగరాజు, గుంటూరు జిల్లా టీచర్స్ గిల్డు అధ్యక్షులు శ్రీ ఎం. రామకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు.

కొన్ని ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్‌మెంటువారు ఇప్పటికే ఖర్చులో పది శాతం కోతను అమలుపరచారని, నిబ్బంది కూడా తగ్గించారని మరొక తీర్మానం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు. ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ల కింద పనిచేసే ఉపాధ్యాయుల జీతాలను ఎంతమాత్రం తగ్గించరాదని ప్రభుత్వం ఆదేశాలివ్వవలసిన కోరారు. కొందరపరి సిబ్బంది జీతాలను తగ్గించరాదని ఎయిడెడ్, సెకండరీ, ఓరియంటల్ పాఠశాలల మేనేజ్‌మెంటువారికి కూడా విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలలో పనిచేసే సిబ్బందికి ప్రతి నెల పదవ తేదీలోపు జీతాలు అందేటట్టు చూడవలెనని, ప్రభుత్వం పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు అమలులో వున్న సెలవు నిబంధనలను పీకివర్తించేయవలెనని, కొత్తగా నిర్మాణమైన కనీస జీతాలని, అమలుపరిచేందుకు వెంటనే తర్యాదు తీసికోవలెనని. పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయేతర సిబ్బందికి పెన్షన్ పద్ధతులను విస్తరించి చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

ఓరియంటల్ సెకండరీ స్కూళ్ళను 1969 మార్చి నిదుంజాలా వి యర్ కళాశాలలుగా స్థాయిని పెంచవలెనని, ప్రయివేట్ మేనేజ్‌మెంటువారి అధీనంలో ఉన్న హయ్యర్ సెకండరీ పాఠశాలలను కూడా 1969 జూన్ నుంచి జూనియర్ కళాశాలలుగా మార్చు చేయడానికి ప్రభుత్వం దర్యాప్తు తీసికోవలెనని కోరుతూ, ఈ విషయంలో ప్రభుత్వంతో సంప్రతించడానికి మేనేజ్‌మెంటు ప్రతినిధులతో సహా రాయబారవర్గాన్ని పంపవలెనని నిర్ణయించారు

పాల్గొనేవారికి కలిగినవారికి కూడా పెంపులలో రు. 15 తరగని భత్యం చెల్లించేటట్టు ఉత్తర్వులు జారీచేయవలెనని వారు అభ్యర్థించారు.

శ్రీ ఎ.ఎస్. ఆర్ ఆంజనేయులు కృతజ్ఞతాభివందనంతో సదస్సు జయప్రదంగా ముగిసినది.

అనుబంధ కళాశాలలలోని ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లు

భీమవరం, ఆగస్టు 21 — ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని అనుబంధ కళాశాలలలోని ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల విషయంలో నిండి నేటవారు ఇటీవల తీసుకున్న నిర్ణయంవల్ల ఇప్పటికే నియమితులయిన ట్యూటర్లు మొదలయినవారి బాలా అన్యాయం జరుగుతుందని మొన్న స్థానిక డి. ఎన్ ఆర్. కళాశాల భవనంలో శాసనమండలి సభ్యులు శ్రీ డి ఎస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభ అభిప్రాయపడినది.

శ్రీ మంగళంపల్లి సూర్యనారాయణ స్వాగత చెప్పారు.

ప్రస్తుతం కాలేజీలలో పనిచేస్తున్న ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లు తగిన విశ్వవిద్యాలయంవారు కల్పించిన విద్యార్హతలు లేని కారణంచేత యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు దత్తు బణాళికలో విధించిన జీతాలు, అలవెన్సులు వ్యవధాటికి పొందకోవడం లేదని నిండకేట్‌వారు చేసిన నిర్ణయంవల్ల బాలా అన్యాయం జరుగుతుందని ఆ నిర్ణయాన్ని పునరాలోచించ యూనివర్సిటీగ్రాంట్సు కమిషన్‌వారు దత్తు బణాళికలో నిర్ణయించిన జీతాలు అలవెన్సులు అందరికీ వర్తింపచేయవలెనని తీర్మానించారు.

అవసరమయితే ఇకముందు నియమితులయినవారికి అధిక విద్యార్హతలు నిర్ణయించవలసినదిగా ఈ సభవారు విశ్వవిద్యాలయం నిండికెటును కోరారు

కళాశాలలో పనిచేస్తున్న అన్ని కళాశాల అధ్యాపకులకు వారాన్నేర్పు ప్రకారం కాకయూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు నిర్ణయించిన జీతాలను అలవెన్సులను 1-4-66 నుంచి ఇప్పించవలసినదిగా నిండికెటువారిని కోరారు.

కృష్ణాజిల్లా పరిషత్తు విజ్ఞప్తి

బందరు, ఆగస్టు 21 — వృద్ధులైన ఉపాధ్యాయులవల్ల ఆధునిక విద్యాపద్ధతి వాడి పోతున్నదని, అందువల్ల ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సును 60 నుంచి 65 సంవత్సరాలకు పొడిగించవలెనని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కృష్ణాజిల్లా పరిషత్తు తీర్మానించినది

పరిషత్తు మూడవ ఏడవ స్థాయి సంఘాలు ఈ తీర్మానాన్ని ఆమోదించాయి. తీర్మానాన్ని శాసనమండలి సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తి వ్యతిరేకించారు పదవ తేదీన పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగినది.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 జానపద గీతాలు 6.55 వినోదసంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ వలె, 8.00 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, పిల్లల సంగీతం 1.00 మహిళాసమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం: ఏ ద్య ఎ న ఉ, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్య బృందం, 6.30 సంగీత సీమలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 మన ఇరుగు పొరుగు రాజ్యాలు - ప్రసంగం, 7.45 లలిత సంగీతం, 8.00 నాటిక, 8.30 చిత్రతరంగిణి, పిల్లల సంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 అమృత వర్షిణి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన ప్రసారసమాప్తి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.00 తెలుగులో వార్తలు, 7.15 జయలక్ష్మి సంగీతం: గాత్రం, 7.75 సుగంధసంగీత 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 లలిత, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం, 5.50 పద్యగేయం, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, వినోద సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగు బాట 7.30 భారతదర్శనం, 7.35 చిత్రసీమ, 7.40 కాలధ్వనికి: ప్రసంగం 7.55 వినోద సంగీతం. 8.00 నాటిక. 8.30 వి.ఎస్ లక్ష్మీనారాయణన్: గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.40 వాతావరణ మాదన జన గణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

283. మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రవళి సే, 2.20 సుగంధసంగీత్. 2.50 సుగంధసంగీత్, సా॥ 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 విరామ సంగీతం 6.45 వాద్యగోష్ఠి, 8.45 చిత్రగానం, 9.45 వాద్య సంగీతం, 10.30 మధుర గీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 6.00 విరామ సంగీతం, 6.15 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 నాటిక, (తమిళం) 8.15 రేడియో న్యూస్‌రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 వాద్య సంగీతం 10.30 చిత్రగానం, 12.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.15 విరామ సంగీతం, 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చిత్రగానం, 7.30 గీతమాలిక, 8.00 మృదు కటికం - నాటిక, 9.00 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ మాదన, జనగణమన, ప్రసార సమాప్తి.

కాకినాడ వార్తలు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు ఇతోధిక సౌకర్యాలు: మంత్రి రామస్వామి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఆగస్టు 21 — రాష్ట్ర వందయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశం ఇటీవల ఇక్కడి శ్రీ సూర్యకళా మందిరంలో దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. రామరాజు సభికులకు స్వాగతం చెప్పారు

శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పంచాయతీలకు ట్రస్టీలవంటివారనిఅన్నారు. ప్రభుత్వ గౌరవాని, సంరక్షించడంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల బాధ్యత గుర్తెరగదగినదని ఆయన అన్నారు.

సూచనీరను అమలుపరించిన తరువాత, సమావేశాన్ని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామసామి ప్రారంభిస్తూ పూర్వం గ్రామీణ ప్రాంతాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాన్ని స్వబంధ పేచాసంస్థలు చేపట్టేవని, ఇప్పుడు ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పంచాయతీరాజ్ సభలు అనుబంధ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల ప్రధాన పాత్ర వహించాలని ఉద్బోధించారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు ఇతోధిక సౌకర్యాలను సమకూర్చే విషయం అధిక పరిస్థితి దక్కనిదగానే ప్రభుత్వం పరిశీలించగలదని హామీ విచ్చారు. రానున్న కాలంలో సుమారు అయిదువందల మంది గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించే సూచనలున్నవని, కేంద్రం అనుమతి కోసం రాష్ట్రం ఎదురు చూస్తున్నదని, కేంద్రం నుంచి ఉత్తర్వులు రాగానే గ్రూప్‌ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకం జరిగగలదని చెప్పారు

జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ బి. పెదకాపు కొత్త కార్యదర్శిని పరిచయం చేశారు

పంచాయతీ సమితుల రాష్ట్ర మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ బి నరసింహరావు మాట్లాడుతూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల స్థితిగతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీరాజ్ స్పెషల్ ఎక్జిక్యూటివ్ శ్రీ ఎం. కృష్ణస్వామి అయ్యంగార్ జిల్లా కలెక్టరు శ్రీ పి ఎస్. కృష్ణన్ ప్రభృతులు ప్రసంగించారు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల తిరుపతి రాష్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వి. వి. రామరాజు, రాష్ట్రీ గ్రామ పంచాయతీ కమాస్తా సిబ్బంది అసోసియేషన్ తరపున శ్రీ జి సుబ్బరాజు మంత్రులకు సన్మాన పత్రాలను సమర్పించారు

కార్యదర్శి శ్రీ కె. గోవర్ధనగిరి వందన సమర్పణ చేశారు.

కొత్త కార్యవర్గం

రాష్ట్ర పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇక్కడ ఇటీవల జరిగినది. ఈ క్రింది కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: వి వి. రామరాజు. (కొటిపల్లి) ఉపాధ్యక్షుడు: జి ఎస్ ఆర్. అంజనేయ ప్రసాద్ (తాడేపల్లి). కార్యదర్శి: కె గోవర్ధనగిరి (ప్రొద్దుటూరు) సంయుక్త కార్యదర్శి: ఎమ్ ఖుదా ఉద్దీన్ (వరంగల్ జిల్లా) కోశాధికారి: బి. సూర్యారావు (దారకపూడి)

లయన్స్‌క్లబ్ సమావేశం

కాకినాడ లయన్స్‌క్లబ్ సమావేశం ఇటీవల ఇక్కడ శ్రీ ఎస్ జోగారావు అధ్యక్షతన జరిగినది ముఖ్యఅతిథిగా కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. వేదాంతం హాజరయ్యారు.

డాక్టర్ కె రామచంద్రరావు కి కొత్త కేలవన్‌లు తమతమ జన్మదినోత్సవాల సందర్భంగా బహూకరించిన పాఠ్యపుస్తకాలను తొలుత ముఖ్యఅతిథి శ్రీ వేదాంతం స్కూలు పిల్లలకు బహూకరించారు.

కార్యదర్శి డాక్టర్ కె. రామచంద్రరావు వందనసమర్పణ చేశారు.

"రెండుదశాబ్దాల స్వాతంత్ర్యం" ఎగ్జిబిషన్

కేంద్ర సమాచార, రేడియో శాఖ ఆధ్వర్యాన సూర్యకళా మందిర్‌లో ఏర్పాటు చేయబడిన "రెండు దశాబ్దాల స్వాతంత్ర్యం" ఎగ్జిబిషన్‌కు శాసనమండలి సభ్యుడు శ్రీ పైడా వెంకట నారాయణ ఇటీవల ప్రారంభోత్సవం గావించారు.

ఎగ్జిబిషన్ ఆఫీసర్ ఘనీపీల్లు స్వాగతం చెప్పారు. రిజ్రైన్ కలెక్టర్ శ్రీ సి. వివేకానందమూర్తి అధ్యక్షత వహించారు.

గత 20 సంవత్సరాల కాలంలో దేశం సాధించిన పురోగతిని ప్రజలు అవగాహన చేసుకొనడానికి ఈ విధమైన ఎగ్జిబిషన్ తోడ్పడగలవని శ్రీ వెంకటనారాయణ తమ ప్రసంగంలో ప

క్రీడాభిరామం

మెర్డెకా సోకర్ పోటీలు:

ఇండియాపై 1-0 తేడాతో దక్షిణ వియత్నాం గెలుపు

బిపో, ఆగస్టు 21 — ఇక్కడ జరుగుతున్న మెర్డెకా సోకర్‌టోర్నమెంట్స్ "ఎ" గ్రూపులో దక్షిణ వియత్నాం గత రాత్రి 1-0 తేడాతో ఇండియాను ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకొన్నది. ఈ ఒక్క గోలు రెండవ హాఫ్‌లో వచ్చింది.

పదకొండు దేశాలు పాల్గొంటున్న ఈ పోటీలో ఇంతవరకు ఆడిన ఆటలలో ఇండియా ఓడిపోయిన మొదటి ఆట ఇది. ఈ ఓటమితో ఇండియా సెమీఫైనల్స్‌కు చేరుకొనే ఆశలు వమ్ముఅయ్యాయి.

మలేషియా 1-0 గోల్స్ తేడాతో థాయిలెండ్‌ను ఓడించి సెమీ ఫైనల్స్‌కువచ్చింది.

పదకొండు దేశాలు పాల్గొంటున్న ఈ పోటీలు లీగు పద్ధతిలో జరుగుతున్నవి. ప్రతి గ్రూపులోను పశ్చిమ, ద్వితీయ స్థానాలలో వచ్చిన జట్లు సెమీ ఫైనల్స్‌లో పాల్గొంటాయి.

రెండవ గ్రూపులో కొరియన్ రిపబ్లిక్ 3-0తో సింగపూరును ఓడించి సెమీ ఫైనల్స్‌కు చేరింది.

296 పరుగులకు హైదరాబాద్‌చే ఇన్నింగ్స్ డిక్లేర్

మద్రాసుజట్టుచే రెండు వికెట్లకు 20 పరుగులు

మద్రాసు, ఆగస్టు 21 — మూడు రోజులపాటు జరిగే ఇంటర్ అసోసియేషన్ క్రికెట్‌మ్యాచ్‌లో విన్న రెండవ రోజు ఆట ముగిసేసరికి మద్రాసుజట్టు రెండు వికెట్ల నష్టానికి 20 పరుగులు సాధించింది.

మొన్న ఆట ముగిసే వేళకు రెండు వికెట్లకు 81 పరుగులుచేసిన హైదరాబాద్ జట్టు, ఏడు వికెట్ల నష్టానికి 296 పరుగులు సాధించి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

మద్రాసు జట్టు ఫీల్డింగ్ బాగావుంటే హైదరాబాద్ స్కోరును 200 లోపునే వుంచగలిగేది.

దీనికి ప్రధానంగా దాద్యుడు వికెట్ కీపర్ రాజకుమార్ స్టంపింగ్‌లోగాని, క్యాచింగ్‌లోగాని దాదాపు ఆరు లేక ఏడు అవకాశాలను రాజకుమార్ చేజేతులా జారవిడిచాడు.

172 పరుగులకు ఆంధ్ర ఆల్ అవుట్

ఎర్నాకులం ఆగస్టు 21 — జూనియర్ ఇంటర్ అసోసియేషన్ క్రికెట్ మ్యాచ్‌లో విన్న రెండవ రోజున ఆట ముగిసేసరిగి కేరళ జట్టు వికెట్లు నష్టం లేకుండా 40 పరుగులు సాధించింది.

అంతకుముందు ఆంధ్ర 172 పరుగులు చేసి అంతా అవుటయ్యారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు చేతిలో ఎ. ఓ. సి. ఓటమి

హైదరాబాద్, ఆగస్టు 21— భద్రీ ప్రసాద్ త్రిపాఠీ రోలింగ్ ట్రోఫీ వాలీబాల్ పోటీ ఫైనల్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు ఎ.ఓ.సి. కేంద్రం (సికిందరాబాద్) జట్టును ఓడించింది.

పోలీసుజట్టు మొదటి గేమును 15-6 తేడాతోను, రెండవ గేమును 15-13 తేడాతోను గెలుపొందగా, మూడవ గేమును ఎ.ఒ.సి. జట్టు 15-4 తేడాతో నెగ్గింది. పోలీసులు నాలవ గేములో 15-10 తేడాతో నెగ్గారు.

ఆర్. టి. సి. క్రికెట్ అసోసియేషన్ క్లబ్ ఆటల పోటీలు

విజయవాడ, ఆగస్టు 21— ఈ నెల 12 వ తేదీ నుంచి 15 వ తేదీవరకు విజయవాడలో కృష్ణాడి జిల్లా ఆర్. టి. సి. క్రికెట్ అసోసియేషన్ క్లబ్ ఆధ్వర్యాన ఆటల పోటీలు నిర్వహించారు. ఈ దిగువ వారు ఆయా పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందారు.

వంద మీటర్లు: శ్రీ ఇ. శివయ్య, పి. ఎల్ నరసయ్య, శ్రీ యం. నరసింహం.

రెండువందల మీటర్లు: శ్రీ ఇ. శివయ్య, పి. ఎల్. నరసయ్య, శ్రీ పి. మురళీకృష్ణ.

మూడు వందల మీటర్లు: శ్రీ ఇ. శివయ్య, శ్రీ యస్. పూర్ణచంద్రరావు, శ్రీ ఎస్. యల్ దారి.

లాంగ్‌జంప్: శ్రీ కె. దుర్గయ్య, శ్రీ పి. యం. శంకరరావు, శ్రీ జె. యస్. పి. లాల్.

హైజంప్, శ్రీ టి. ప్రభాకరరావు, శ్రీ పి. యస్. శంకరరావు, శ్రీ యస్. పూర్ణచంద్రరావు.

షాట్‌పుట్: శ్రీ యం. యస్. నారాయణ, పి. యస్. నరసయ్య, శ్రీ పి. దక్షిణామూర్తి.

డిస్కస్: శ్రీ టి. ప్రభాకరరావు, శ్రీ పి. దక్షిణామూర్తి, శ్రీ పి. యల్ నరసయ్య.

జావెలిన్‌తో: శ్రీ ఎస్. ఎం. అలి, శ్రీ ఎస్. పంజీవరావు, శ్రీ టి. ప్రభాకరరావు.

రిలే: బాల్ బ్యాడ్‌మింటన్: కొత్తగూడెం విన్నర్సు; నూజివీడు రన్నర్సు.

కేరమ్స్: జగ్గయ్యపేట విన్నర్సు, అమ్మంగి రన్నర్సు.

చెస్: గుడివాడ విన్నర్సు, మచిలీపట్నం రన్నర్సు.

విజేతలకు బహుమతిప్రదానం

విజయవాడ, ఆగస్టు 21 — స్వాతంత్ర్యదినోత్సవ వందనంగా రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ క్లబ్‌ను నెలకొల్పారు.

కృష్ణా డిపో జనరల్ కంట్రోలర్ శ్రీ జి. ప్రభాకర గుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఇ. రాజగోపాల్, సమావేశానికి అధ్యక్షత వహించారు. డిపో మేనేజర్ శ్రీ పి. రామకృష్ణారావు స్వాగతం చెప్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ షేక్ జహీరుద్దీన్ వివేదికను సమర్పించారు.

డిపో జనరల్ కంట్రోలర్ శ్రీ గుప్త పాల్గొని ఉత్సవం చేస్తూ అధికారులు, సిబ్బంది అన్యోన్యతతో మెలగాలని అన్నారు.

స్థానిక సిరించేంబర్ అధ్యక్షులు శ్రీ పి. జి. బెనర్జీ తమ సహోద్యోగులకు కలిసి ఎల్లప్పుడూ ఉండగలవని తెలియజేశారు.

రీజినల్ వర్క్‌షాపు వర్క్‌మేనేజర్ శ్రీ వి. మద్దాలి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఐ. వి. వేణుగోపాలరావు, స్టోర్సు ఆఫీసర్ శ్రీ యం. ఎల్. అంజయ్య ప్రసంగించారు.

ఆటలు, అతిథి శ్రీ బెనర్జీ విజేతలకు బహుమతులు అందజేశారు.

శ్రీ యం. కుటుంబరావు వందనసమర్పణచేశారు.

ఇండియా బాలురజట్టుకు పరోక్ష విజయం

వర్కింగ్‌సన్, ఆగస్టు 21 — 12-5 ఓవర్లలో పది పరుగులకు ఆరు వికెట్లు తీసుకొన్న అప్పన్నపురి అరుణకుమార్ బౌలింగ్ ప్రతిభ కారణంగా ఇంగ్లండులో పర్యటిస్తున్న ఇండియా స్కూల్ బాలుర జట్టు కంబైన్డు నార్త్ర్స్కూల్స్ ఎలెవెన్ జట్టుపై 78 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఇండియా జట్టు 137 పరుగులు చేయగా నార్త్ర్స్ స్కూల్స్‌జట్టు 59 పరుగులు మాత్రమే సాధించ గలిగి ది

ఇండియాజట్టు తమ పర్యటనలో సాధించిన విజయాలలో ఇది ఎనిమిదవది.

భోజన విరామ సమయానికే ఇండియా జట్టులోని మొదటి నలుగురు 44పరుగులకే అవుట్‌కాగా గెలుపు అవకాశాలు సన్నగిల్లాయి

అయితే, అరుణకుమార్ 61 పరుగులు చేసి ఓటమినుంచి తనజట్టును బయట పడవేశాడు

ఇంగ్లండ్ జట్టులో ఓపెనర్ కాక్‌బర్న్ తప్ప ఎవరూ ఇండియా స్పిన్‌బౌలింగ్‌కు ఎట్టుకోలేక పోయారు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సమావేశాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 21— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వివిధ విభాగాల సమావేశాలు, సర్వసభ్య కార్యవర్గ సమావేశాలు 24 వ తేదీనుంచి మూడు రోజులపాటు జరుగనున్నవి.

24 వ తేదీ ఉదయం మహిళా విభాగం సమావేశం. సాయంత్రం మూడుగంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుంది. సాయంత్రం 5-15 గంటలకు సారస్వత పరిషత్ హాలులో ఉత్తరప్రదేశ్ గవర్నర్, అకాడమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన సభ జరుగుతుంది.

తరువాత 6-30 గంటలకు శ్రీ గోపాలరెడ్డి రచన "వాన చినుకులు" అనే గ్రంథావిష్కరణసమావేశం అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆవిష్కరిస్తారు.

శ్రీ గోపాలరెడ్డి అకాడమీ నూతన ప్రచురణలు ఆవిష్కరిస్తారు

25 వ తేదీ ఉదయం గ్రాంట్సు కమిటీ సమావేశం. మధ్యాహ్నం సాంస్కృతిక పథకాల సంఘం సర్వసభ్య సమావేశాలు జరుగనున్నవి.

సాయంత్రం 6-15 గంటలకు సారస్వత పరిషత్ హాలులో శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి శతజయంతి ఉత్సవాలు జరుగుతాయి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada 2
Editor: Narla Venkateswararao



బందరులో జరిగిన శాసనసభ్యులు, రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ గొతు లచ్చన్న జన్మదినోత్సవం సభలో అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగా ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం
చిత్రంలో శ్రీ లచ్చన్న భార్య శ్రీమతి యశోదాదేవి కూడా వున్నారు

'మా చిత్రాలలో బాలనటులకు ప్రాముఖ్యమిత్తాము'

శ్రీ నాగేశ్వరరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— ముందు తాము నిర్మిస్తున్న చిత్రాలలో బాలురకు తగినంత అవకాశం ఇవ్వగలమని ప్రముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మొన్న ఇక్కడ ప్రకటించారు.

రవీంద్రభారతిలో జరిగిన "రవీంద్ర బాలానందసంఘం" ద్వితీయ వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

సభకు డాక్టర్ యం. వి. ఎస్. శర్మ అధ్యక్షత వహించారు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

జవహర్ బాలభవన్ సూపరింటెండెంట్ శ్రీమతి కె. శారదాదేవి ప్రసంగించారు.

"ఆటుమంచి మాస్టే" "దేశం నన్ను పిలుస్తోంది" "విజ్ఞప్తి" "కోంది" నాటికలు కుమారి నాగపద్మ "బాలగోపాల తరంగం" ప్రదర్శన జరిగాయి.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ: సంస్కృతం ఎం. టెన్సు పరీక్ష

1967 ఏప్రిల్‌లో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నిర్వహించిన సంస్కృతం ఎం. టెన్సు పరీక్షలో 14 వ రిజిస్టర్ నెంబరుగల శ్రీ వి. ఎస్. జి. వరప్రసాద్ అనే అభ్యర్థి ఉత్తీర్ణుడైనాడు. ఈ అభ్యర్థి తిరుమణి (నాలుగివ్రాంచి) వ్యాకరణ విద్యాన్ (తెలుగు) కోర్సులలోను చేరి విద్యాభ్యాసం చేయడానికి అర్హుడు.

దేశానికి యువతరం నాయకత్వం అవశ్యకత

శ్రీకాకుళం సభలో ఆచార్య రంగా విజ్ఞప్తి

శ్రీ లచ్చన్న సేవకు ఆయన జన్మదినోత్సవంలో
శ్రీ నూతక్కి రామశేషయ్య ప్రభృతుల ప్రశంసలు

శ్రీకాకుళం, ఆగస్టు 21 —

పెదలను ఆదర్శంగా తీసుకొని ఈ తరం యువకులు ముందు తరాలకు నాయకత్వం వహించడానికి ఒక ఉద్యమం ఊపుగా ఉద్యమించవలసిన ఆవశ్యకత కలదని అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్ జి రంగా మొన్న ఇక్కడ ఉద్బోధించారు.

శ్రీ లచ్చన్న జన్మదినోత్సవం సభను ఆచార్య రంగా ప్రారంభిస్తూ, శ్రీ లచ్చన్న జీవితం నుంచి ఆయన సేవల నుంచి నిరంతర కార్యదీక్ష పటిమను, త్యాగాన్ని, నిస్వార్థాన్ని, ప్రజాపాలి ప్రజాశ్రేయోభిలాషను యువతరంవారు అలవరచుకొనవలసి వున్నదని ఉద్ఘాటించారు.

సభకు పరిస్సా ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ నూతక్కి రామశేషయ్య అధ్యక్షత వహిస్తూ, ప్రజలలో నిత్యసాధ్విహృదయతో వారి అభిమానం శ్రీ లచ్చన్నకు అపారంగా కలిగినదన్నారు.

అఖిలభారత వెనుకబడిన శాఖులసంఘం రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ గొతు లచ్చన్న 59వ జన్మదినోత్సవం ఇక్కడి రామవృక్ష తియేటరులో జిల్లా స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన జరిగినది. పది వేలమంది ప్రజలు జిల్లా నలుమూలల నుంచి అమితోత్సాహంతో వచ్చి పాల్గొన్నారు.

శాసనసభ్యులు సర్వశ్రీ చౌదరి సత్యనారాయణ, కిశోరాపాత్రుడు కృష్ణమూర్తి, నెలవర్తి రామలు, తంగి సత్యనారాయణ, సీమ్మా జగన్నాథం, ప్రతాపరుద్రరాజు, బాబు పరాంకుశం నాయుడు మరికొందరు రైతునాయకులు లచ్చన్న పాల్గొనిన వివిధ ప్రజోద్యమాలు, వాటిలో ఘనవిజయాలు ముఖ్యంగా 1962 అదనపు భూమిపన్ను చట్టం రద్దుచేయించడంలో ఆయన వహించిన పాత్ర గురించి ప్రశంసించారు శ్రీయుతులు బంకు పల్లి లక్ష్మణశాస్త్రి పుటాల అప్పారావు, జె. వి. సుబ్బారావు ఆశీస్సులు పలికారు.

శ్రీ లచ్చన్న జన్మదినకానుకగా ఆయన సతీమణి శ్రీమతి యశోదాదేవికి అభ్యర్థన సందేశంవారు అభిమానులు ఇచ్చిన వస్త్రాలను ప్రదానం చేశారు. జిల్లా స్వతంత్రపార్టీ రు 1,116 లు, పార్టీ శాసన సభ్యులు చాలామంది తలొక రు 100 లు నియోజకవర్గం, ప్రజలు వంద రూపాయల చొప్పున వార్షిక కార్యకర్తలు. అభిమానులు మొత్తం సుమారు పదివేల రూపాయలను సమర్పించారు.

సాయంత్రం శ్రీకాకుళం కలెక్టరు వద్దకు లచ్చన్న మరి మూడువందల మంది రైతులు రైతునాయకులవెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కిసు హెచ్చింపు చట్టాన్ని వ్యతిరేకిస్తూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

రాష్ట్ర అసెంబ్లీ వద్దకు పదివేల మంది కూలీల యాత్ర

శ్రీ ఎలమందారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 21— వ్యవసాయ కూలీ సమస్యలను గురించి ఎదుర్కొనడానికి తెచ్చిన బిల్లు తప్పు అయిదు లక్షల సంతకాలతో ఒక పిటిషన్‌ను ప్రభుత్వానికి సమర్పించడానికి సుమారు పదివేలమంది వ్యవసాయ కూలీలతో ఒక "కూలీ దండు"ను రాష్ట్ర అసెంబ్లీ వద్దకు తీసుకెళ్ళాలని రాష్ట్ర వ్యవసాయ కూలీల యూనియన్ కార్యవర్గం నిన్న నిర్ణయించినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎల్లమందారెడ్డి నిన్న పత్రికల వారికి తెలిపారు.

బంకరు భూములు వంటివి ఇళ్ళ స్థలాలకు పట్టాలు మంజూరు, ధరలను అదుపు చేయడం, కనీస వేతనాలను నిర్ణయించడం మొదలగు తమ సమస్యలగురించి వారు తమ పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీ శీతకాల సమావేశం జరిగే సమయంలో "కూలీదండు" యాత్రను నిర్వహించడానికి రాష్ట్రవ్యాప్తంగా 100 కూలీ సభలు ఏర్పాటు చేయబడతాయని శ్రీ రెడ్డి తెలిపారు.

యు. జి. సి. స్కేల్ అమలుపరచడంలో తీవ్ర జాప్యం

అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— అనుబంధ కళాశాల ఉపాధ్యాయుల సంఘం నాలవ వార్షిక సమావేశం నిన్న ఇక్కడ న్యూ సైన్స్ కాలేజీలో జరిగినది.

ఈ సందర్భంవారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రధాన కార్యదర్శి శ్రీ కోట ఆనందరావు వివరించారు. 16 మాసాల క్రితం సిఫారసుచేసిన యు జి సి. స్కేళ్ళను అమలుపరచడంలో జాప్యం జరుగుతున్నట్లు నిరసన తెలియచేస్తూ ఈ సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

ఎయిడెడ్ ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు కండిషన్లను క్రోడీకరించడంపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తూ మరొక తీర్మానం ఆమోదించారు.

అంతకుముందు నివేదికసమర్పణ చేస్తున్న ప్రధాన కార్యదర్శి శ్రీ స్వామిరెడ్డి వార్షిక నివేదిక సమర్పించారు.

పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్స్ సమస్యలు

మంత్రి శ్రీ నరశింగరావుకు వినతిపత్రం సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— పి డబ్ల్యు. డి. వర్క్‌షాప్స్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ జె. వాగేశ్వరరావు నిన్న శ్రీ జె. వి. నరసింగరావును కలుసుకొని ఒక వినతిపత్రం సమర్పించారు.

ధనశేశ్వరం, శేషాసరంలోని వర్క్‌షాపుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో వారు అభ్యర్థించారు.

ఈ సమస్యలను గురించి ఎరిగించిన తర్వాత ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర యూనివర్శిటీ: ఎమ్. టెక్. (కెమికల్ ఇంజనీరింగ్) డిగ్రీలు

ఈ క్రింది రిజిస్టరు నంబరుగల అభ్యర్థులు ఎమ్. టెక్. (కెమికల్ ఇంజనీరింగ్) డిగ్రీలకు అర్హులని ఆంధ్రయూనివర్శిటీ ప్రకటించింది.

280 (ఏప్రిల్ 1966)
251 (సెప్టెంబర్ 1966)

విపణివీధి

బులియను మార్కెట్

విజయవాడ, ఆగస్టు 21—

వెండి 1 కిలోగ్రాము	865.00
" 10 గ్రాములు	8.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	425.00
పాంగొల్లులో	410.00
అమలాపురంలో	400.00

ధాన్యం

అక్కుబస్తు	31.19
వెంబర్లు	37.13

నిత్యం

అక్కుబస్తు	66.50
వెంబర్లు	78.02

అపరాలు

కందులు	120.00
మినుములు	185.00
పెసలు (కొత్తవి)	110.00
శనగలు	170.00
వేరుశనక్కాయ	113.04
వేరుశనగ పప్పు	168.75
వేరుశనగ నూనె	303.00

మద్రాసు మార్కెట్

(ఫ్యూచరింగ్)

మద్రాసు, ఆగస్టు 21—

వేరుశనగ నూనె	288.00
వేరుశనగ పిండి	40.00
వేరుశనగపప్పు	12.00
అముదపు నూనె	285.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్ ఆగస్టు 21— (శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. పోస్ట్ నెం. 43939)

[ధరలు 100 కి. గ్రా. లకు]

నమపు	220.00	235.00
కందులు	133.00	136.00
ఎర్ర కందులు మిస్సవి	125.00	129.00
పెసలు	120.00	125.00
మినుములు	185.00	200.00
శనగలు	180.00	183.00
ఉలవలు	70.00	74.00
వత్తిగింజలు	59.00	60.00
మంచినూనె	81.25	—
పెద్ద కందిపప్పు	18 .00	185.00
చిన్న కందిపప్పు	174.00	75.00
మినపపప్పు	265.00	270.00
పెసరపప్పు	175.00	180.00
పిరి శనగపప్పు	210.00	215.00
ఇలాతికాయ	90.00	105.00
ధనియాలు	125.00	150.00
శనగపప్పు	210.00	213.00
బెల్లం	165.00	185.00
మిర్చి	220.00	290.00
పెంతపండు	230.00	400.00
ఉల్లిగడ్డలు	25.00	25.00
గోధుమలు	145.00	150.00
ఎర్ర గోధుమలు	—	—

మీ నిర్వహణ ఖర్చులు తగ్గించుకోండి

టివియస్ వారు అమ్మే ఆటో విడిభాగాలను కొనండి

మీమోటారు లేక బస్‌ల స్వంతదారుని అడగండి. టివియస్ వారు అమ్మే వస్తువులు భాగాలు బాగా పనిచేస్తాయని చాలాకాలం మన్నుతాయని చెబుతాడు అతడు.

కారణము: టివియస్ ద్వారా అమ్మకమయ్యే వస్తువుల తయారీదారులు వారి వారి వ్యక్తిగత రంగాలలో నిపుణులైన నాయకులు

చాలా కాలం పరీక్షచేసి విశిష్టమైన ఆటో విడిభాగాలనే టివియస్‌వారు లభింపజేస్తారు.



టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై - తిరుచ్చి - తిరునల్వేలి - పుదుక్కోటై - శేలమ్ - కోయంబత్తూరు - త్రివేంద్రమ్.
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగళూరు - సికింద్రాబాదు (ఆ.ప్ర.)
మద్రాసు ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగళూరు.